
వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 18, జనవరి 2025 | 16 పేజీలు


## పోలీస్ క్రీడాకారుల క్రీడా ప్రదర్శన స్ఫూర్తిగా నిలవాలి




16లో.. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

2 లో..



# గ్రామాల్లో స్థానిక సమరం



**ప్రభాతవార్త, హనుమకొండ బ్యూరో:** గ్రామాల్లో స్థానిక ఎన్నికల సందడి ప్రారంభమైంది. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలను నిర్వహించే అవకాశాలు మెండుగా కనిపించడంతో ఎన్నికల సంఘం కూడా ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లు సిద్ధం చేసుకుంటుంది. ఇప్పటికే తుది ఓటర్ల జాబితాను విడుదల చేశారు. పోలింగ్ బూతులను సిద్ధంగా ఉంచారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ ప్రారంభమైంది. సర్పంచుల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల నాటికి బ్యాలెట్ పత్రాల ముద్రణ పూర్తిస్థాయిలో చేసేలా ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటుంది. సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులకు ఏఏ గుర్తులు కేటాయించాలో ఇప్పటికే నిర్ణయించారు. బ్యాలెట్ పత్రాలకు సంబంధించి రంగులను కూడా నిర్ణయించారు. ఫిబ్రవరి మాసంలో ఎన్నికలు జరుగుతాయని బలంగా వాయిస్ వినిపిస్తుంది.

- బ్యాలెట్ పత్రాల ముద్రణ ప్రారంభం
- సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థుల గుర్తుల నిర్ణయం
- రిజర్వేషన్లపై కొరవడిన స్పష్టత
- నామినేటెడ్ పదవుల భర్తీపై ఫోకస్
- ఈనెల 27న ముగియనున్న మునిసిపాలిటీల పాలకవర్గాల పదవీకాలం
- ఇక వరుస స్థానిక ఎన్నికలు జరిగే అవకాశం



16లో..

## ప్రభుత్వ పథకాల అమలుకు పకడ్బందీగా సర్వే నిర్వహించాలి..

- క్షేత్రస్థాయిలో అధికారులు సర్వే సరళిని పరిశీలించాలి..
- జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- కొత్తపల్లిలో సర్వే ప్రక్రియను పరిశీలన చేసిన కలెక్టర్

**కాటారం, ప్రభాతవార్త:**
ప్రభుత్వ పథకాల అమలుకు పకడ్బందీగా సర్వే నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో అధికారులు సర్వే సరళిని పరిశీలించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం ఆయన కాటారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో సర్వే ప్రక్రియను కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లా వ్యాప్తంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రతా కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారుల ఎంపి కనాలుగు ప్రతిష్ఠాత్మక ..

## తెలంగాణ పరువుతీస్తున్న కల్వకుంట్ల కుటుంబం..!




16లో..

- పదేళ్ల కేసీఆర్ పాలనలో అన్నీఅక్రమాలే..!!
- బిడ్డ లిక్కర్‌కేసులో.. కొడుకు ఈ కార్ రేసు కేసులో
- నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగాకృషి
- స్థానికసంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలి
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
గత 10ఏళ్ల కేసీఆర్ పాలనలో అవినీతి, అక్రమాలు రాజ్యమేలయని, ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బిడ్డతీహార్ జైలుకు వెళితే... రేపో మాపో కొడుకు ఈ కార్‌రేసు కేసులో జైలుకు వెళ్ళానున్నాడని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపించారు. జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం రఘునాథపల్లి మండలం నిడిగొండ సత్యసాయి గార్డెన్స్‌లో శుక్రవారం నిర్వహించిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ గత 10ఏళ్ల కేసీఆర్ పాలనలో అన్నీ అవినీతి, అక్రమాలు రాజ్యమేలయని ఆరోపించారు.

# గ్రామాల్లో స్థానిక సమరం

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం కూడా ముందుగా గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని దృఢ సంకల్పంతో ఉంది. 2024 జనవరి 31న సర్పంచుల పదవీకాలం ముగిసింది. అదే సంవత్సరం ఫిబ్రవరి 2 నుంచి గ్రామపంచాయతీలు అన్ని ప్రత్యేక అధికారుల పాలనలోకి వెళ్లాయి. సంవత్సర కాలం నుండి గ్రామాలు ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. దీంతో తప్పనిసరిగా ఎన్నిక లు నిర్వహించాలని ప్రభుత్వము కంకణం కట్టుకుంది. మండల ప్రజా పరిషత్ లకు 2024 జూలై మూడవ తేదీన, జిల్లా ప్రజా పరిషత్లకు అదే సంవత్సరం జూలై 4న పదవీ కాలము ముగిసింది. ఎంపీపీ, జడ్పిటిసి ఎన్నికలు కూడా గ్రామపంచాయతీ ఎన్నికల అనంతరము నిర్వహించేందుకు ప్రభుత్వము సిద్ధమవుతుంది. ప్రస్తుతము మండల, జిల్లా ప్రజా పరిషత్తులు కూడా ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. మున్సిపాలిటీలకు ఈనెల 27న పదవీ కాలము ముగియనుంది. ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలకు కూడా ఫిబ్రవరిలో పదవీకాలం ముగుస్తుంది. దీంతో వరుస ఎన్నికలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వము ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు పథకాలన్నీ అమలకు శ్రీకారం చుట్టి స్థానిక పోరుకు సిద్ధమయ్యేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకుంది. ఈనెల 26న ప్రతిష్టాత్మకమైన నాలుగు పథకాలను అమలు చేసేందుకు శ్రీకారం చుడుతుంది. స్థానిక ఎన్నికల నేపథ్యంలోనే ప్రభుత్వము పథకాలను అమలు చేసేందుకు చర్యలు చేపట్టిందని ప్రచారము ముమ్మరంగా జరుగుతుంది. ప్రతిపక్ష పార్టీలు కూడా ఇదే ప్రచారాన్ని చేస్తున్న సంగతి తెలిసిందే. కాగా నామినేటెడ్ పదవులను కూడా భర్తీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది. కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ పెద్దలు కూడా నామినేటెడ్ పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఈ నెలాఖరు నాటికి పోస్టులను భర్తీ చేసేలా ప్రణాళిక బద్ధంగా రాష్ట్ర ప్రభుత్వము ముందుకు సాగుతుంది. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు పూర్తయి ప్రభుత్వము ఏర్పడిన నాటి నుండి నామినేటెడ్ పోస్టులపై ఎంతోమంది కాంగ్రెస్ నాయకులు ఎదురుచూస్తున్నారు. మొదటినుంచి పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ శాసనసభ, లోక్సభ, ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులకు గెలుపుకు ఎంతగానో కృషి చేశారు. వారంతా నామినేటెడ్ పోస్టుల కోసం కొంతకాలంగా ఎదురుచూస్తున్న నేపద్యంలో ప్రభుత్వము వారికి న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా నామినేటెడ్ పోస్టుల భర్తీకి సిద్ధంగా ఉన్నారు. పార్టీని నమ్ముకొని మొదటి నుంచి పని చేస్తున్న వారికి పదవులను కట్టబెట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో వారి సేవలను ఉపయోగించుకునేలా రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానం ప్రయత్నిస్తుంది. పదవులను ఇస్తే మరింత ఉత్సాహంగా వారు స్థానిక ఎన్నికల్లో పనిచేస్తారు. అభ్యర్థుల గెలుపునకు సర్వశక్తులు ఒడ్డుతారు.

రిజర్వేషన్లు మారుతాయని కొంతకాలంగా ప్రచారం జరుగుతుంది. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్ల విషయమై నేటికి స్పష్టత లేదు. సర్వత్ర చర్చనీయాంశమైంది. రిజర్వేషన్లకు సంబంధించి ప్రభుత్వం కూడా మోనంగానే ఉంది. కుల గణన కూడా దీంతో రిజర్వేషన్లు మారుతాయని చర్చ జరుగుతుంది. కులగనన్న ప్రకారం రిజర్వేషన్లు ప్రకటించే అవకాశం కనిపిస్తుంది. రిజర్వేషన్ల నిర్ణయం తర్వాతే నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు.ఎన్నికల సంఘం మాత్రం ఎన్నికలకు సంబంధించి తమ పరిధిలోని పనులు చక చక చేసుకుంటూ వెళ్తున్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలు కాగానే మున్సిపాలిటీల ఎన్నికలు జరుగుతాయని ఉద్దేశంతో ఆశావాహులు పరుగులు పెడుతున్నారు. ఇప్పటినుంచి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఇది ఇలా ఉండగా పంచాయతీ ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ గుర్తులను ప్రకటించింది. బ్యాలెట్ పత్రాల ముద్రణ కు సన్నాహాలు చేస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే నాటికి బ్యాలెట్ పత్రాల ముద్రణ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. సర్పంచ్ అభ్యర్థులకు గులాబి రంగు వార్డు సభ్యుల అభ్యర్థులకు తెలుపు రంగు బ్యాలెట్ పత్రాలు సిద్ధం చేస్తున్నారు. సర్పంచ్ అభ్యర్థులకు ఉంగరం కత్తెర ఫుట్బాల్ బ్యాట్ బ్యాట్స్మెన్ స్టంప్స్ లేడీస్ పర్స్ టీవీ రిమోట్ టూత్ పేస్టు పాన్ చక్క డబ్బా బెండకాయ కొబ్బరి చెట్టు వజ్రం నల్లబోర్డు బకెట్ డోర్ హ్యాండిల్ చేతి కర్ర మంచం బిస్కెట్ జల్లెడ పలక టేబుల్ బ్యాటరీ నైట్ బ్రష్ పడవ చైన్ చెప్పులు గాలి బుడగ గుర్తులు ఇచ్చేందుకు నిర్ణయించారు. వార్డు సభ్యులకు విద్యుత్ స్తంభం, షటిల్, బీరువా, స్టూల్, పొయ్యి, గ్యాస్ సిలిండర్, గౌన్, గరాట, కుండ, ఇల, డిష్ ఆంటీనా, మూకుడు, గాజు గ్లాసు, ఐస్ క్రీమ్, కవర్, కటింగ్ ప్లేయర్, హాకీ స్టిక్, కర్ర బంతి, నైట్ ట్రై, బూస్ట్ డబ్బా గుర్తులు కేటాయిస్తూ నిర్ణయించారు. పరిస్థితులను గమనిస్తున్న వివిధ పార్టీల నాయకులు గ్రామపంచాయతీ ఎన్నికలు త్వరలో జరిగే అవకాశం ఉండటంతో స్థానిక పోరుపై దృష్టి సారించారు. ఇప్పటికే మండల నియోజకవర్గ స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తూ కార్యకర్తలను స్థానిక పోరుకు సిద్ధం చేస్తున్నారు. అధికార పార్టీ అభివృద్ధి పనులపై దృష్టి సారించింది. పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక పోరులో విజయం సాధించాలని అధికార పార్టీ నాయకులు వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు.

## గుడుంబా స్థావరాలపై ముమ్మర దాఢి

### 7గురిపై కేసునమోదు, 35లీటర్ల గుడుంబా, 500లీటర్ల బెల్లంపానకం పట్టివేత

**గార్ల, జనవరి17 ప్రభాతవార్త:** మహబూబాబాద్ ఎక్సైజ్ పోలీసులు, గార్ల పోలీస్‌లతో కలిసి ప్రభుత్వ నిషేదిత గుడుంబా తయారి స్థావరాలపై ముమ్మరంగా దాఢిచేసిన సంఘటన మండలంలో శుక్రవారం జరిగింది. ఎక్సైజ్ సిఐలు జి. చిరంజీవి, సిహెచ్ నాగేశ్వరరావు,లు తెలిపిన వివరాల ప్రకారం సారాయి నిర్మూలన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధి గార్ల మండలంలోని బుద్దారం, అంజనాపురం గ్రామాలలో జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి బి.కిరణ్ ఆద్వర్యంలో ఎక్సైజ్ పోలీసులు, గార్ల ఎస్సై షేక్ రియాజ్‌పాష, పోలీస్‌సిబ్బందితో కలిసి ఉమ్మడిగా గుడుంబా తయారి స్థావరాలపై ముమ్మరంగా దాఢిచేయడం జరిగిందని తెలిపారు. అనంతరం గ్రామాలలో అవగాహన కార్యక్రమం చేపట్టి ప్రభుత్వ నిషేదిత గుడుంబాను తయారు చేయరాదని, గుడుంబా నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అవగాహన కల్పించారు. మండలంలో గుడుంబా తయారు చేయడం కాని అమ్మకాలు, రవాణా చేసిన చట్టరిత్య కటినచర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు హెచ్చరించారు. ఈదాడులలో 35లీటర్ల గుడుంబాను, 500లీటర్ల బెల్లం పానకంను స్వాదీనం చేసుకొని సంబందిత ఏడుగురు గుగులోత్ కమిలి, భూక్య నాగలక్ష్మి, ఇస్లావత్ చిన్న, ఇస్లావత్ మునియా, భూక్య బుజ్జి, ధరావత్ అచ్చమ్మ, బాణోత్ జ్యోతి,లపై కేసు నమోదుచేసి తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రవీందర్ ముందు బైండోవర్ చేయడం జరిగిందని పెర్కోన్నారు. ఈకార్యక్రమంలో ఎక్సైజ్ సిఐ,లు జి. చిరంజీవి, సిహెచ్ నాగేశ్వరరావు, సిహెచ్ నీరజ, ఎక్సైజ్ ఎస్సైలు ఐ. అశోక్, జి. చంద్రశేఖర్, ఆర్. కిరిటి, పోలీస్‌సిబ్బంది, గార్లపోలీస్‌సిబ్బంది, తదితరులున్నారు.

## శతాధిక వృద్ధురాలు (105) మృతి

**గార్ల, జనవరి17 ప్రభాతవార్త:**

శతాధిక వృద్ధురాలు మృతిచెందిన విషాధసంఘటన మండల కేంద్రంలో శుక్రవారం జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని కొలిమికొట్టం బజారుకు చెందిన సీప జయలక్ష్మి(105) మృతిచెందింది. నిత్యం ఇంట్లో తన నిత్యకార్యక్రమాలు సజావుగా చేసుకుంటు ఆరోగ్యంగానే ఉందని, స్థానికులతో, ఇరుగుపొరుగు వారిని, అందరిని మందలిస్తు మంచిచెడులను తెలుసుకుంటు మంచి విషయాలను చెప్తు అందరిలో తలలోనాలికగా మెదిలింది. శతాధిక వృద్ధురాలు మృతితో మండల ప్రజలు తండో పతండాలు తరలి సందర్శించారు. మండల సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మండలంలోని వివిధ రాజకీయ పార్టిల నాయకులు కందునూరి శ్రీనివాస్, కట్టెబోయిన శ్రీనివాస్, జడ సత్యనారాయణ, అలవాల సత్యవతి, గంగావత్ లక్ష్మణ్‌నాయక్, జడ ఐలమ్మ, బయ్యారం సిఐపై శ్రీను, జయ మల్లయ్యలు మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులు అల్లుడు శ్రీహరి, కూతురు విజయలక్ష్మి, సరస్వతి, తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. మృతురాలికి నలుగురు కుమారులు, ఇద్దరు కూతుర్లు, మనుమరాల్లు, మనుమల్లు ఉన్నారని, ముగ్గురు కుమారులు మరణించారని తెలిపారు.

# తెలంగాణ పరువుతీస్తున్న కల్వకుంట్ల కుటుంబం..!



మొదటిపేజీ తరువాయి

కల్వకుంట్ల కుటుంబంలో ఎంతోమందిపై కేసులు ఉన్నాయని, ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బిడ్డ తీహార్ జైలుకు వెళితే.. రేపో మాపో కొడుకు ఈకార్ రేసు కేసులో జైలుకు వెళ్ళనున్నాడని ఆరోపించారు. నేను నీకు ఇస్తా.... నువ్వు నాకు ఇవ్వు అనే విధంగా అవినీతికి పాల్పడిన కేటీఆర్ ఇది క్విడ్ ప్రొకో కిందకు రాదా అని కడియం ప్రశ్నించారు. ఈ కేసును కేటీఆర్ లొట్టపీస్ కేసు అని అంటున్నాడని అయితే ఏసీబీ, ఈడీ ఎందుకు విచారణ చేస్తున్నాయని, హైకోర్టు, సుప్రీంకోర్టు బెయిల్ ఇవ్వడానికి ఎందుకు నిరాకరించాయని దుయ్యాబట్టారు. కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ పరువు తీస్తోందని ఈసందర్భంగా కడియం శ్రీహరి ఆగ్రహంవ్యక్తం చేశారు. ఇక మరో ఎమ్మెల్యే సిగ్గులేకుండా మాట్లాడుతున్నాడని, డిగ్రీ కళాశాల, 100పడకల అస్పత్రి నేనే తీసుకువచ్చానని అంటున్నాడని అలా అనడానికి కొంచెమైన సిగ్గు ఉండలాని ఆగ్రహం వ్యక్తంచేశారు. మనపై జరుగుతున్న దాడిని ప్రతిగటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

**– నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా కృషి..:**

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రతీఎకరానికి దేవాదుల ఎత్తిపోతల పథకంద్వారా రెండు పంటలకు సాగునీరు అందించడానికి అహర్నిశలు కృషి చేస్తున్నాని తెలిపారు. గత పదేళ్లుగా సాగునీటి కాలువలను పట్టించుకోలేదని దింతో పూడిక నిండి, చెట్లు పెరిగి నిరూపయోగంగా మారాయన్నారు. కాలువలు మారమ్మత్తు చేయడానికి 6నెలలుగా వెంటపడుతున్నా ఇంకా కొలిక్కిరాలేదని వెల్లడించారు. ధర్మసాగర్ సౌత్‌కెనాల్ ద్వారా, ఆర్ఎస్ ఘనపూర్ నవాబ్‌పేట ప్రధానకాలువ ద్వారా, అశ్వరావుపల్లి కుడి కాలువ ద్వారా, మల్లన్న గండి కుడికాలువ ద్వారా, పంపుహౌస్‌లు, యూటిలు, ఓటిల ద్వారా అన్ని కాలువలకు నీరు అందించేందుకు నిరంతరంపాటు పడుతున్నట్లు తెలిపారు. కాలువల ద్వారా చివరి ఎకరం వరకు నీరు అందాలంటే ఎక్కడి వారు అక్కడ కాలువలలో పూడిక ఉందా, జంగిల్ క్లియరెన్స్ ఉందా, పంపు హౌస్ లు సక్రమంగా పని చేస్తున్నాయా లేదా అని పర్యవేక్షించాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు. కాలువలలో పూడిక తీసి, తూములు బాగుచేసి ఏడాది లోపు ప్రతీ ఎకరానికి గోదావరి జలాలు అందించే బాధ్యత నాదేనని హామీఇచ్చారు. ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబ్‌పేట రిజర్వాయర్ ప్రధాన కాలువ లైనింగ్ కొరకు 148కోట్లు మంజూరు అయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు. వేలేరు, ధర్మసాగర్ మండలాలకు 104కోట్లతో మరో ఎత్తిపోతల ప్రాజెక్టును చేపట్టినట్లు, ఇందులో 3లిఫ్ట్‌లు ఉంటాయని 6నుండి 7నెలలో 3లిఫ్ట్‌లను పూర్తిచేసి సాగునీరు అందిస్తానని వెల్లడించారు. నియోజకవర్గంలోని ప్రతీఎకరానికి, ప్రతీ గ్రామానికి సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నాని దానికి మీ అందరి సహకారం కావాలని కోరారు. 2025మార్చి లోపు 220 కేవి సబ్‌స్టేషన్ నిర్మాణ పనులను పూర్తి చేస్తానని దింతో నియోజకవర్గంలో లో ఓల్టేజి సమస్య లేకుండా హై ఓల్టేజితో విద్యుత్ సరఫరా జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే రాయగూడెంలో 33/11కేవి సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తిఅయి ప్రారంభోత్సవానికి సిద్దంగా ఉందని, అలాగే మరో మూడు కుర్చపల్లి, కొండాపూర్, సాగరం లలో కొత్త సబ్‌స్టేషన్లు మంజూరు అయ్యాయని వీటిని కూడా 6నెలలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు వస్తానని తెలిపారు. ఈనెల 26నుండి మరోనాలుగు సంక్షేమ పథకాలు అమలులోకి రానున్నాయని, ఈ సంక్షేమ పథకాల అమలులో, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో గ్రామ స్థాయిలో క్రియాశీలకంగా వ్యవహారించాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. వ్యవసాయం చేసే భూములకు రైతు భరోసా ద్వారా ఏడాదకి 12వేల రూపాయలు అలాగే భూమి లేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా ఏడాదికి 12వేల రూపాయలు, ఇంటి స్థలం ఉండి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు, ఇప్పటి వరకు రేషన్ కార్డు లేని పేదలకు కొత్త రేషన్ కార్డులు అందించనున్నట్లు వెల్లడించారు. వీటి అమలుకు గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి నిజమైన లబ్ధిదారులకు ఈ పథకాలు చేరే విధంగా గ్రామ స్థాయిలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు స్టేషన్ ఘనపూర్ ను మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేయించానని, అతి త్వరలో స్టేషన్ ఘనపూర్ గ్రామాన్ని పట్టణంగా అభివృద్ధి చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. 26కోట్లతో ఇంటిగ్రేటెడ్ డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణం. 45కోట్లతో 100పడకల అస్పత్రి నిర్మాణం, 200కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణం, 30కోట్లతో డిగ్రీ కళాశాల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులకు ఫిబ్రవరి 2వ వారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. అప్పుడే ముఖ్యమంత్రి గారితో స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి 50కోట్ల నిధులు మంజూరు చేయిస్తానని పేర్కొన్నారు.

**స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలి..:**

స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. ప్రజలలో ఉంటూ ప్రజామద్దతు ఉన్నవారికే అవకాశం లభిస్తుందని ఆయన స్పష్టంచేశారు. ప్రజలలో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, కాంగ్రెస్ జెండా భుజాన వేసుకున్న వారే నాకు బంధువులు, ఆత్మీయులని పేర్కొన్నారు. ఇందులో ఎవరికీ ఎలాంటి అనుమానాలు అవసరం లేదని, నేను 30ఏళ్లుగా కాంగ్రెస్‌లో ఉన్న నాకు టికెట్ ఇవ్వాలి.... నేను రోజు శ్రీహరిసార్ తోనే తిరుగుతా నాకు టికెట్ ఇవ్వాలి అంటే కుదరదని హెచ్చరించారు. ప్రజలలో ఉన్నవారికి పదవులు వెతుక్కుంటూ వస్తాయని తెలిపారు. నాకు కొత్త, పాత అనే దానితో అవసరం లేదని ప్రజలలో ఉంటూ ప్రజా పలుకుబడి ఉన్నవారికే టికెట్ ఇస్తానని కడియం స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా మార్చాలని ఈసందర్భంగా పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో పార్టీ పటిష్టానికి ప్రణాళిక బద్దంగా ముందుకు పోవాలని తెలిపారు. ఇది మన కుటుంబం, మన కుటుంబ మార్యదను మనమే కాపాడుకోవాలని, కలసి ఉంటేనే బలం ఉంటుందని, స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో సభ అధ్యక్షులు కోళ్ల రవి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు లావణ్య, బనుక శివరాజ్, గుడి వంశీధర్‌రెడ్డి, బొల్లంనాగేందర్, దూసరి గణపతి, బోయిని రాజు, మండల పార్టీ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జిల్లా మండల యువజన నాయకులు సమన్వయ కమిటీ సభ్యులు మహిళా కాంగ్రెస్ సభ్యులు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు

*టేకుమట్ల జనవరి 17 ప్రభాతవార్త*



మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవని టేకుమట్ల ఎస్సై దాసరి సుధాకర్ హెచ్చరించారు. శుక్రవారం ఎస్సై సుధాకర్ రాఘవ రెడ్డి పేట బ్రిడ్జి వద్ద వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనంలో నడపరాదు, డ్రైవింగ్ చేసే క్రమంలో సెల్ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు, మైనర్ పిల్లలు వాహనాలు నడపరాదు. వాహనములకు బండి కాగితాలు సక్రమంగా ఉండేలా ఉండాలి. వాహనమునకు ముందు, వెనుక భాగంలో నెంబర్ ప్లేట్ అగుపడే విధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ పోర్ట్ చార్జీలు పెంచాలని లారీ యజమానుల సమ్మె

**కోల్ బెల్టులో నిలిచిపోయిన బొగ్గు రవాణా.**

**8వ రోజుకు చేరిన లారీల సమ్మె**

*భూపాలపల్లి టౌన్, జనవరి 17, ప్రభాతవార్త:*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భూపాలపల్లి, గణపురం మండలాల లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 8వ రోజు కూడా సమ్మె కొనసాగుతుంది. డీజిల్, మెంటనేన్స్ ఖర్చులు భారీగా పెరిగిపోయాయని, దీనికి తోడు ఫైనాన్స్ కిస్తీలు కూడా కట్టలేని పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లారీల నిర్వహణ భారం పెరగడం, కిస్తీలు కట్టలేక అప్పుల బాధతో పలువు యజమానులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వాపోయారు. పెరిగిన ఖర్చులు దృష్టిలో పెట్టుకొని కోల్ ట్రాన్స్పోర్ట్ యాజమాన్యాలు టన్ను బొగ్గు కు రు.300, బ్రిక్స్ కు రు.400 పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. ట్రాన్స్పోర్ట్ చార్జీలు పెంచేవరకు సమ్మె విరమించేది లేదని, ఆందోళన ఉధృతం చేసి సింగరేణి జిఎం కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. సమ్మె కారణంగా ఒక వేయి లారీలు ఎక్కడికక్కడ నిలిచిపోవడం తో బొగ్గు రవాణా ఆగిపోయింది. లారీల సమ్మె లో భూపాలపల్లి మరియు గణపురం లారీ అసోసియేషన్ అధ్యక్షులు మేకల చంద్రయ్య ,జగ్గారావు, టిప్పర్ అసోసియేషన్ అధ్యక్షుడు పుట్ట రవి, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అన్వర్ పాషా, నాయకులు చెరుకుతోట శ్రీరాములు, కావటం సురేందర్, ఎనగంటి రమేష్, తిరుపతిరావు, రోడ్డు రవి, బాలచంద్ నాయక్ లారీల యజమానులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ కొరకు దరఖాస్తులు

*భూపాలపల్లి రూరల్, జనవరి 17, ప్రభాతవార్త:*

జిల్లా కలెక్టర్ జయశంకర్ భూపాలపల్లి ఆదేశానుసారము జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఎస్సీ/ఎస్టి, పి సి ఆర్/పి ఓ ఏ యాక్ట్1989 జయశంకర్ భూపాలపల్లి నందు. కేటగిరి (1) నందు ఐదుగురు అనధికార సభ్యులు షెడ్యూల్డ్ కులముల/ షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారు సభ్యత్వము కొరకు ధరఖాస్తు కోరనైనవనీ. కావున ఆసక్తి గల షెడ్యూల్డ్ కులముల / షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారు (షెడ్యూల్డ్ కులముల / షెడ్యూల్డ్ తెగలకు చెందిన ఆర్గనైజేషన్ / అసోసియేషన్ కు చెందిన వారై ఉండవలెను మరియు వారు షెడ్యూల్డ్ కులముల/ షెడ్యూల్డ్ తెగల వారికి చేసిన సేవా కార్యక్రమములతో) తేది 22012025 సాయంత్రము 05.00 గం++. ల లోపు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి గారి కార్యాలము ఐ డి ఓ సి., జయశంకర్ భూపాలపల్లి జిల్లా నందు దరఖాస్తు చేసుకొనగలరు, ఈ కమిటీ నందు ఎన్నికైన సభ్యులకు ఎలాంటి రిక్రూమెంట్ లు, టిఏ డిఏలు ఉండవని తెలియజేశారు.

## ఏఐవైఎఫ్ 2025 క్యాలెండర్ ఆవిష్కరణ

*భూపాలపల్లి టౌన్, జనవరి 17, ప్రభాతవార్త:*



అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ను జిల్లా కేంద్రంలో రావి నారాయణ రెడ్డి భవన్ లో ఆవిష్కరించడం జరిగింది... ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల శ్రీకాంత్ మాట్లాడుతూ యువజనుల హక్కులకై ఏఐవైఎఫ్ ఉద్యమిస్తుందని అన్నారు.... కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి మాట తప్పిందని మండిపడ్డారు ...గత బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇంటికో ఉద్యోగం మరియు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వక జీవితాలతో చెలగాటం ఆడుకున్నారని అన్నారు.. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేసింది కానీ ఉద్యోగాల భర్తీ లో జాప్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు.... కొత్తగా వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇకనైనా ఉద్యోగాలన్నీ భర్తీ చేసి యువతి యువకులను ఆదుకోవాలని అన్నారు... ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ మాజీ ఏఐవైఎఫ్ నాయకులు క్యాతరాజు సతీష్, నేరెళ్ల జోసఫ్, కూనూరి భగత్, పంగ మహేందర్, జోగేష్, సింహాద్రి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకింగ్, ఆర్ ఆర్ బి పరీక్ష కోసం 100 రోజుల ఉచిత శిక్షణ

*భూపాలపల్లి రూరల్, జనవరి 17, ప్రభాతవార్త:*

ఆర్ఆర్బి, ఎస్ ఎస్ సి, బ్యాంకింగ్ రిక్రూట్మెంట్ ఫౌండేషన్ కోర్సు కోసం 100 రోజుల ఉచిత శిక్షణ ఇవ్వనున్న శ్రీమతి. టి శైలజ జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి అధకారి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల అభ్యర్థులు డబ్ల్యు డబ్ల్యు డాట్. టీజీ బిసి స్టడీ సర్కిల్. సిజిజి. గౌడ్ డాట్ ఇన్ ఆన్ లైన్ ద్వారా ఈనెల 20వ తేదీ నుండి ఫిబ్రవరి 9వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన సూచించారు. అయితే తల్లిదండ్రుల ఆదాయం గ్రామీణ ప్రాంతాలో రూ.1,50,000, పట్టణ ప్రాంతాల్లో రూ.2,00,000/ మించ కూడదని ఆయన పేర్కొన్నారు. ఎంపిక విధానం ఇంటర్మీడియట్, డిగ్రీ పరీక్షలో పొందిన మార్కుల ఆధారంగా అలాగే రిజర్వేషన్ నియమం ప్రకారం ఉంటుందని స్పష్టం చేశారు. అర్హత గల అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఫిబ్రవరి 12 నుండి 14 వరకు ఉంటుందని, ఫిబ్రవరి 15వ తేదీ నుండి ఉచిత శిక్షణ ప్రారంభం అవుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 0870 2571192, 04024071178 నెంబర్లను సంప్రదించాలని . టి శైలజ జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి అధకారి కోరారు.

## ఎస్సీల వర్గీకరణ చేపట్టాలి : ఎమ్మార్పీఎస్

*చిట్యాల, జనవరి 17 ప్రభాతవార్త:*

ఎస్సీల వర్గీకరణను వెంటనే చేపట్టి అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు నేరెళ్ల ఓదెలు మాదిగ, మండల అధ్యక్షుడు దొడ్డే శంకర్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలంలోని చల్లగరిగ గ్రామంలో మండల అధ్యక్షుడు దొడ్డే శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 7న లక్ష డబ్బులు, వేయి గొంతుకల నినాదంతో నిర్వహించబోయే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా దూడపాక రాజు, ఉపాధ్యక్షుడిగా కోడెపాక సంతోష్, ప్రధాన కార్యదర్శిగా దూడపాక దివాకర్, కార్యదర్శిగా రాజేందర్, సంయుక్త కార్యదర్శిగా ఓరుగంటి నగేష్, కోశాధికారిగా సిరి పెల్లి శ్రావణ్, నోముల రాజేందర్, ప్రచార కార్యదర్శిగా సోమిడి ప్రభుదాస్, గౌరవ అధ్యక్షుడిగా నోముల శివశంకర్, ముఖ్య సలహాదారులుగా సిరిపెల్లి సారయ్య, నోముల రాజయ్య, సోమిరెడ్డి మొగిలి, మామిడి లింగయ్య లను ఎన్నుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.



## సదరం క్యాంపునకు దరఖాస్తులు

*భూపాలపల్లి రూరల్, జనవరి 17, ప్రభాతవార్త:*

సదరం క్యాంపు కొరకు రెన్యువల్ దరఖాస్తులు మరియు కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు మీసేవ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునేవారు మీసేవ కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని సదరం క్యాంపులకు అర్హత కలిగిన వారు సంబంధిత డాక్టర్ పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించబడును సదరన్ క్యాంపు ఈ నెల 20వ తారీకు సోమవారం రోజున జిల్లాలోని చిట్యాల మొగుళ్లపల్లి కాటారం మహాదేవపూర్ మహా ముత్తారం పలిమల మలహర్రావు రేగొండ ఘన పూర్, భూపాలపల్లి మరియు మున్సిపాలిటీ చెందిన ప్రజలు శారీరక మరియు వినికిడి కంటి చూపు మరియు మానసిక క్యాంపులు నిర్వహించబడునని పై షెడ్యూల్ ప్రకారం స్లాట్ బుక్ చేసుకొని మెడికల్ రిపోర్ట్స్ మరియు బెరా సర్టిఫికేట్ మరియు ఈఎన్టి కోటి హాస్పిటల్ రిపోర్ట్స్ తో సదరన్ క్యాంప్ కు హాజరుకావాలని తెలియజేశారు.

## రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

**-బయ్యారం ఎస్సై తిరుపతి**

*బయ్యారం, జనవరి17, ప్రభాతవార్త:*



రోడ్డుభద్రత నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే ప్రమాధాలకు ఆస్కారమే ఉండదని బయ్యారం ఎస్సై తిరుపతి అనాన్రు. రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం బయ్యారంలోని ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వమించారు. ఈ సందర్భంగా అతివేగంగా వాహనాలు నడుపొద్దన్నారు. ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడుపొద్దని, మద్యం సేవించి వాహనాలను నడుపరాదని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ను తప్పనిసరిగా ధరించాలన్నారు. కారులో ప్రయాణం చేసేటప్పుడు సీటుబెల్టు పెట్టుకొవద్దని రోడ్డు భద్రతా నియమాలపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## డ్యామ్ నిర్మాణానికి నిధులు కేటాయించాలి

*మరిపెడ, జనవరి17, ప్రభాతవార్త:*



డోర్నకల్ నియోజకవర్గంలోని ఉగ్గంపల్లి-చిన్నగూడూరు గ్రామాల మధ్య ప్రవహిస్తున్న ఆకేరు నదిపై ఆనకట్ట నిర్మాణం చేపట్టాలని బిజెపి రాష్ట్ర నాయకులు డి.ఎస్ వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సంబందిత వినతిపత్రాన్ని మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్కు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆకేరు వాగుపై డ్యాం లేకపోవడంతో నీరు వృధాగా ప్రవహిస్తుందన్నారు. ఆనకట్ట నిర్మాణం చేపడితే రైతులు మూడు పంటలు పండించుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా గంగాదేవి ఆలయ నిర్మాణానికి కృషిచేయా లన్నారు. త్వరితగతిన నిధులు మంజూరు చేసి రైతుల ఇబ్బందులను తీర్చాలని కోరారు. వారి వెంట బిజెపి నాయకులు ఉన్నారు.

## అర్హులకు సంక్షేమ పథకాలు అందాలి

*మరిపెడ, జనవరి17, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వం జనవరి 26న ప్రవేశపెట్టబోయే రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేసన్కార్డులు, రైతుకూలీలకు రైతుభరోసా సంక్షేమ పథకాలు అర్హులకు అందజేయాలని సిపిఐ మండలపార్టీ నాయకులు మారగాని బాలకృష్ణ అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో అధికారులు పారదర్శకత పాటించాలని అన్నారు. పార్టీలకు అతీతంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి లబ్ధిదారుల ఎంపిక జాబితను గ్రామసభలో ప్రవేశపెట్టాలన్నారు. రైతుభరోసాలో రెండు పంట కాలాలకు చెందిన డబ్బులను రైతుల ఖాతాలో జమచేయాలన్నారు. భూమిలేని కూలీల అందరికి రైతుభరోసా పథకాన్ని వర్తింపజేయాలన్నారు. నూతన రేషన్కార్డులు అర్హులకు వచ్చేవిధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మల్లెపాక యాకన్న, ఏఐటియుసి నాయకులు నారాయణ, అంజి తదితరులు పాల్గొన్నారు.




# సరస్వతి పుష్కరాలను ఘనంగా నిర్వహిస్తాం

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**ఫిబ్రవరి 7, 8, 9న**

**మహా కుంభాభిషేకం**

*కాళేశ్వరం, జనవరి 17, ప్రభాతవార్త*

పవిత్ర పుణ్యక్షేత్రం కాళేశ్వరంలో ఫిబ్రవరి 7, 8, 9 వ తేదీలలో జరిగే మహా కుంభాభిషేకం, మే లో జరుగు సరస్వతి పుష్కరాలు ఘనంగా నిర్వహిస్తామని కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మే15 నుండి 26 వరకు జరుగు సరస్వతీ పుష్కరాలు, ఫిబ్రవరి 7, 8, 9 తేదీల్లో జరిగే మహా కుంభాభి షేకం కార్యక్రమాలు నిర్వహణ,ఆలయ అభివృద్ధి పనులపై శుక్రవారం కాళేశ్వరం ఈఓ కార్యాలయంలో దేవస్థానం, పోలీస్, రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, వైద్య శాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..శ్రీ కాళేశ్వర దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే మహా కుంభాభిషేకానికి సుమారు 20 వేల వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. గోపురం పనులు పూర్తి చేయాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు. సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా మరుగుదొడ్లు, లైటింగ్, దుస్తులు మార్పుకొను గదులు, స్నానాలు చేయడానికి కుళాయిలు, ఘాట్స్, రహదారుల మరమ్మతులు, వాహనాల పార్కింగ్ స్థలాల ఏర్పాట్లపై అధికారులకు చేయాల్సిన పనులపై దిశానిర్దేశం చేశారు. పెండింగ్ ఉన్న పనులను అన్నిశాఖల అధికారులతో సమన్వయంతో త్వరితగతిన



పూర్తిచేయాలని ఆదేశించారు. పుష్కరాలు నిర్వహణకు అన్ని శాఖల అధికారులు మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని సూచించారు. చేపట్టాల్సిన పనులకు సంబంధించి ఇచ్చిన నివేదికల్లో మార్పులు, చేర్పులు ఉంటే ప్రతిపాదనలు పంపాలని సూచించారు. సరస్వతి పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు ఏప్రిల్ 30వ తేది వరకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు ఇచ్చిన నివేదికలు ఆధారంగా తయారు చేసిన ప్రణాళికలపై ఆర్కిటెక్చర్ జి.ఎస్.వి సూర్యనారాయణ మూర్తి వివరించారు. మే15 నుండి 26 వరకు నిర్వహించే సరస్వతి పుష్కరాలకు అన్ని ప్రణాళిక బద్దంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పుష్కరఘాట్ల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. గోదావరి నదిలోకి వెళ్ళడానికి అనువుగా తాత్కాలిక రోడ్డు నిర్మించాలని తెలిపారు. వీవీపీ ఘాట్ నుండి పుష్కర ఘాట్లను అనుసంధానం చేసే విధంగా తాత్కాలిక రోడ్డు నిర్మించాలని తాత్కాలిక రోడ్డు నిర్మాణానికి రైతులను సంప్రదించి పుష్కరాల వరకు రహదారి నిర్మాణానికి అవకాశం ఇచ్చే విధముగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పుష్కరాలకు పెద్ద ఎత్తున భక్తులు వాహనాలలో వచ్చే అవకాశం ఉంటుందని పార్కింగ్ సౌకర్యం కల్పించాలని తెలిపారు. వీఐపీ ఘాట్ వద్ద ఉన్న రోడ్డును సైతం విస్తరణ చేయాలని రైతులతో మాట్లాడి రెండు వైపులా వాహనాలు వెళ్లేందుకు తాత్కాలిక రోడ్డు నిర్మాణం చేపట్టాలని తెలిపారు. గోదావరి నది ప్రమాదాలు జరగకుండా ప్రమాదం హెచ్చరికల సూచిక బోర్డులతో కూడిన ఇనుప ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఆర్ అండ్ బి నుండి గంగారం క్రాస్, కాళేశ్వరం వరకు రోడ్డును మరమ్మత్తు చేసి అందుబాటులోకి తేవాలని, ప్రమాదాలు జరగకుండా సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణకు తాత్కాలికంగా పారిశుధ్య ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం తాత్కాలిక బస్ స్టాండ్ ఏర్పాటు స్థలం, వివిఐపి ఘాట్, ప్రధాన ఘాట్ నుండి వివిఐపి ఘాట్ వరకు రహదారి నిర్మాణం, మెయిన్ రోడ్డు నుండి ఘాట్ వరకు రెండు వరుసల రహదారి నిర్మాణం చేపట్టే పనులను పరిశీలించారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఎస్పీ బోనాల కిషన్, డిపిఓ నారాయణ రావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖల అధికారులు, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 21 చలో హైదరాబాద్

**టిఏజిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొలం రాజేందర్**

*కాటారం, జనవరి 17, ప్రభాతవార్త*




ఆదివాసీల సమస్యల పరిష్కారానికై ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం (టీఏజీఎస్ ) జిల్లా ప్రధాన కార్యదర్శి పొలం రాజేందర్ తెలిపారు. శుక్రవారం కాటారం మండలంలోని మద్దులపల్లి గ్రామంలో జిల్లా కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు మద్దుకూరి శ్రీను అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆదివాసి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలలో ఆదివాసీల రిజర్వేషన్ తొలగింపుకు వ్యతిరేకంగా, ఆదివాసి చట్టాలను అమలు చేయాలని, ఆదివాసి ప్రాంతంలోని ఆదివాసీల అభివృద్ధి విద్య, వైద్యం, భూములకు పట్టాలు, ఉద్యోగ కల్పనా, బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని జనవరి 21న ఛలో హైదరాబాద్ ఇందిరా పార్క్ ఎదుట జరిగే ఆదివాసీలా మహాగర్జనకు ఆదివాసీలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు.

## పూర్వ విద్యార్థులకు సంఘమిత్ర ట్రస్ట్ ఆర్థిక సహాయం అందజేత

*భూపాలపల్లి రూరల్, జనవరి 17, ప్రభాతవార్త:*



పూర్వ విద్యార్థుల కుటుంబాలకు సంఘమిత్ర ట్రస్ట్ అండగా ఉంటుందని సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్, సంఘమిత్ర ట్రస్ట్ చైర్మన్ గుర్రపు రవీందర్ తెలిపారు. శుక్రవారం భూపాలపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బొమ్మ తిరుపతమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆమె పిల్లలు ముగ్గురు సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో చదువుకున్నారు. కావున శుక్రవారం సంఘమిత్ర ట్రస్ట్ సభ్యులు బొమ్మ తిరుపతమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘమిత్ర ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ సంఘమిత్ర కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ట్రస్టు తరపున నిరుపేదలైన పూర్వ విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని కూడా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర కళాశాల ప్రిన్సిపల్ ఇ. హరికృష్ణ, లెక్చరర్స్ ఆనంద్, టి.నరేష్, ఎన్. ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు నవోదయ ఎంపిక పరీక్ష

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

జవహర్ నవోదయ విద్యాలయ ఎంపిక పరీక్ష నేడు ఉదయం 11.30 గంటలకు 80 మంది విద్యార్థుల అడ్మిషన్ కోసం నిర్వహించేందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వరంగల్ జవహర్ నవోదయ కళాశాల ప్రిన్సిపాల్ బి. పూర్ణిమ తెలిపారు. 202526 విద్యా సంవత్సరం పూర్వపు వరంగల్ నుండి 6వ తరగతిలో ప్రవేశానికి ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. పరీక్ష రోజున పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్త్ ఉంటుందని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ప్రశాంతంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేయడానికి జిల్లా అధికారులను నియమించడం జరిగిందని ఆమె తెలిపారు.

## అక్రమ కట్టడాలపై అధికారుల కొరడా

**ఇంటి సామాగ్రి పనిముట్లను**

**స్వాధీన పరుచుకున్న జిపి సిబ్బంది**

*కాటారం, జనవరి 17, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల గంగారం మూల రోడ్డు వద్ద ప్రభుత్వ భూములలో అక్రమ కట్టడాల నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా ఇండ్ల నిర్మాణాలు చేపడుతున్నారనే సమాచారంతో రేగులగూడెం పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారికి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. అయినను కూడా అక్రమ నిర్మాణాలదారులు సంక్రాంతి పండుగ నేపథ్యంలో, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు దినాలను ఆసరా చేసుకొని నిర్మాణాల దారులు అక్రమ కట్టడాలను జోరుగా కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అక్రమ కట్టడాల నిర్మాణాల వద్దకు వెళ్లి సంబంధిత గ్రామపంచాయతీ సిబ్బందిచే కట్టడాలకు సంబంధించిన పనిముట్లు, ఇతర సామాగ్రిని గ్రామపంచాయతీ ట్రాక్టర్ సహాయంతో పంచాయతీ కార్యాలయానికి తరలించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా మండల పంచాయతీ అధికారి వీరస్వామి మాట్లాడుతూ... మండలంలోని ప్రభుత్వ భూములలో అక్రమ కట్టడాలు చేపడితే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వ భూములలో అక్రమ కట్టడాలు చేపడితే వెంటనే నూతన పంచాయతీ రాజ్ యాక్ట్ ప్రకారం తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు.



## అర్హులైన లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి

**అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**

*టేకుమట్ల జనవరి 17 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలైన ఆహార భద్రత కార్డు ( రేషన్ కార్డు) లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు లాంటి సంక్షేమ పథకాలలో అర్హులను గుర్తించి పారదర్శకంగా జాబితాలు తయారుచేసి ప్రభుత్వానికి సమర్పించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ పి అశోక్ కుమార్ శుక్రవారం అన్నారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండలంలోని అంకుశాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేను అదనపు కలెక్టర్ పి అశోక్ కుమార్, బిసిఎస్ఓ శ్రీనాథ్ సందర్శించి సర్వేను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు నిర్వహిస్తున్న సర్వేలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని, ప్రతి గ్రామ పంచాయతీ నందు పరిశీలన నిమిత్తం క్షేత్రస్థాయిలో సర్వే టీమ్లను ఏర్పాటు చేయడం జరిగిందని, అర్హులైన లబ్ధిదారుల ఎంపిక అనంతరం గ్రామసభల ద్వారా ఆమోదం పొందుటకు సంబంధిత జాబితాలు పారదర్శకంగా ఉండాలని సర్వే టీం లకు పలు సూచనలు సలహాలు చేశారు. రైతు భరోసా నిమిత్తం నిర్వహిస్తున్న సర్వేలో సాగులో ఉన్న భూములను మాత్రమే పరిగణలోకి తీసుకోవాలని, సాగు లో లేకుండా ఉన్న భూములను రైతు భరోసా పథకానికి ఎంపిక చేయరాదని వారు అన్నారు. టేకుమట్ల తహసిల్దార్ కె విజయలక్ష్మి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పనస అనిత, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్, గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్, వ్యవసాయ విస్తరణ అధికారి భరత్ కుమార్, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సాంకేతిక సహాయకులు వినీల గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# 20 వ తేదిన జరిగే లక్ష డప్పులు వేల గొంతుల సన్నాహక మహా ప్రదర్శనను విజయవంతం చేయండి

**హరిత కాకతీయలో వేల గొంతులు లక్ష డప్పుల కార్యక్రమానికి మద్దత్తుగా రౌండ్ సమావేశంలో పాల్గొన్న కుల సంఘాల నాయకులు ప్రజా సంఘాల నాయకులు ..**

**మిట్టపల్లి సురేందర్ ప్రముఖ కవి రచయిత....**

**వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు..**

*జనవరి 17, ప్రభాతవార్త బాలసముద్రం :*

ఈరోజు హరిత కాకతీయలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో లీళీశి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ నేతృత్వంలో అన్ని కుల సంఘాలు ప్రజాల సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది..తెలంగాణలో శీది రిజర్వేషన్ల వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వేయి స్తంభాల గుడి నుండి అంబేద్కర్ విగ్రహాల వరకు మహా ర్యాలీ ప్రదర్శన ఉంది ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా మందకృష్ణ మాదిగ గారు విచ్చే స్తున్నారు.. కావున కుల సంఘాల నాయకులు సంఘాల నాయకులు అధిక సంఖ్యలో వచ్చి మహా ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది..మరియు ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరగబోయే వెయ్యి గొంతులు లక్ష డప్పుల మండే మాదిగల గుండె చప్పుడు దండోరా సాంస్కృతిక మహా ప్రదర్శన విజయవంతంకై హైదరాబాదులో జరిగే ప్రదర్శన విజయవంతం చేయాలని కోరడం జరిగింది.. ఈ సమావేశానికి అతిథులుగా మిట్టపల్లి సురేందర్ కవి రచయిత మరియు బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గార్లు హాజరై మాట్లాడుతూ అదేవిధంగా ప్రజాసంఘాల నాయకులు కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ.. గౌరవ సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే అమలు చేయాలని,వర్గీకరణ చేస్తే విజయోత్సవం లేకుంటే సర్కారుకు చావు డప్పే అని, దండోరా దండయాత్ర చూపిస్తామన్నారు. ఎస్సీలలో ఉన్నటువంటి అన్ని కులాల ప్రజలకు విద్యా, ఉద్యోగ రంగాలతో పాటు అన్ని రంగాలలో జనాభా ప్రాతిపదికన సమాన వాటా దక్కాలనే ప్రధాన ధ్యేయంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై 30 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేస్తున్నామని గౌరవ సుప్రీంకోర్టు వర్గీకరణకు అనుకూలంగా ఇచ్చిన తీర్పును తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని అదేవిధంగా మాలల కుట్రలు తిప్పి కొట్టేందుకు ప్రతి మాదిగ బిడ్డ డప్పు సంకనేసుకుని ఫిబ్రవరి 7న జరిగే "వెయ్యి గొంతులు లక్ష డప్పులు" మాదిగల సాంస్కృతిక మహా ప్రదర్శనకు తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది.. వర్గీకరణ మీద దేశవ్యాప్తంగా వేసిన కమీషన్లు, కమిటీలు వర్గీకరణకు సానుకూలంగా ప్రభుత్వాలకు నివేదికల సమర్పించాయని ఆయా పార్టీలు మేనిఫెస్టోలో కూడా వర్గీకరణకు అనుకూలంగా ఉన్నాయని అయినా కూడా కొంతమంది స్వార్థ మాల రాజకీయ నాయకులు వర్గీకరణ జరగకుండా అడ్డుకుంటున్నారని ధ్వజమెత్తారు సమాజంలో ఉన్న అన్ని వర్గాలు వర్గీకరణ ఉద్యమానికి



బాసటగా నిలిచాయన్నారు , లక్షల కోట్లు సంపాదించిన గడ్డం వివేక్ కుటుంబం రాజకీయ రూపంలో ఆగస్టు 1 తేదిన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు కాకుండా వర్గీకరణ జరగకుండా సామాజిక న్యాయానికి అడ్డుపడుతున్నారన్నారు , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వ్యక్తి గతంగా వర్గీకరణకు సానుకూలంగా ఉన్న తిఐదిది అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అడ్డుపడుతున్నాడన్నారు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ కలలు కన్నా రిజర్వేషన్ల సమాన పంపిణీయే వర్గీకరణ ఉద్యమం అన్నారు, ఇన్ని ఏళ్ళుగా రిజర్వేషన్ల ఫలాలను మాల సామాజిక వర్గం వారే వారి జనాభాకు మించి లబ్ధి పొందుతున్నారన్నారు, వర్గీకరణ ఉద్యమం ఎవరికి వ్యతిరేకం కాదన్నారు. లీళీశిలీ సమాజంలో ఉన్న అన్ని వర్గాల కోసం పోరటం చేస్తుందన్నారు, మాదిగ, ఉపకులాల విద్యార్ధులకు విద్య ఉద్యోగ అవకాశాలు రావాలంటే జీవితాలు బాగుపడాలంటే వర్గీకరణ జరగాలని తెలిపారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పును అమలు చేస్తాను చేయకుండా మాట తప్పి ముందుకెళ్తుందని తక్షణమే వర్గీకరణ చేయాలని అదేవిధంగా వర్గీకరణ వ్యతిరేకుల కుట్రలు అడ్డుకునేందుకు భూమి ఆకాశం దద్దరిల్లేలా మాదిగల మండే గుండె చప్పుడును ప్రపంచానికి తెలియజేసేందుకు ఫిబ్రవరి 7 న హైదరాబాదులో తలపెట్టిన "వెయ్యి గొంతులు లక్ష డప్పుల" మాదిగల సాంస్కృతిక మహా ప్రదర్శన విజయవంతం చేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలోమంద కుమార్ మాదిగ, బొడ్డు దయాకర్ మాదిగ బొచ్చు తిరుపతి మాదిగ గోపు జయపాల్ రెడ్డి రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు, మేకల కేదార్ యాదవ్ రాష్ట్ర అధ్యక్షులు బైరపాక జయకర్ బార్ కౌన్సిలింగ్ సభ్యులు, వీరదాసు వెంకటరత్నం మాదిగ లాయర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు, నీలా శ్రీధర్ రావు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, తండూరి మోహన్, వేల్పుల సూరన్న కాపు, బుట్టి శ్యామ్ జాతీయ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు, రామచంద్రయ్య యాదవ్, ఎమ్మార్పీఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మందుబాబులకు అడ్డగా.. జూనియర్ కళాశాల

### బీరుసీసాలు, బాటిళ్లు దర్శనం

*(పరకాల ప్రభాతవార్త )*

ప్రభుత్వ కళాశాల తాగుబోతులకు అడ్డగా మారిపోతున్న సంఘటన పరకాల పట్టణంలో చోటు చేసుకుంది. ప్రతిరోజు రాత్రి ఎనిమిది దాటితే చాలు కళాశాల మైదానం మందుబాబులకు అడ్డగా మారుతోంది . పరకాల పట్టణంలోని కళాశాల మైదానములో ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలతో పాటు డిగ్రీ కళాశాల ఆవరణంలోనే ఏర్పాటు చేశారు. ఇక్కడ ఉన్నత పాఠశాల తో పాటు డిగ్రీ వరకు విద్యార్థులు చదువుతున్నారు. సంక్రాంతి సెలవులతో పాటు ప్రతిరోజు రాత్రివేళల్లో గుర్తు తెలియని వ్యక్తులు ఇక్కడ మద్యం సేవిస్తున్నట్లు తెలుస్తోంది. ఉదయం వచ్చేసరికి బీరు సీసాలు, వాటర్ సీసాలు, చిప్స్ ప్యాకెట్లు, సిగరెట్లు, అగ్గి పెట్టెలు తదితర వస్తువులు కళాశాల గ్రౌండ్ లో దర్శనమిస్తున్నాయి. పాఠశాలలో ఇలా ప్రతిరోజు బీరు సీసాలు, క్వార్టర్ సీసాలు, చిప్స్ ప్యాకెట్లు సిగరెట్ డబ్బాలు అగ్గి పెట్టె డబ్బాలు చూడవలసిన పరిస్థితి దాపురించిందని విద్యార్థులు, ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉంటే పాఠశాలలో ఒక భార్ అండ్ రెస్టారెంట్ గా తయారయ్యే పరిస్థితి నెలకొంది. సంబంధిత అధికారులు పాఠశాలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇలాగే వదిలిపెడితే పాఠశాలలు కూడా దాబాలుగా మారే ప్రమాదం లేకపోలేదని స్థానికులు పేర్కొంటున్నారు. కళాశాల మైదానం గేట్లకు తాళాలు లేకపోవడంతో మందుబాబులకు అడ్డంగా మారుతోంది. ఇప్పటికైనా పోలీసులు రాత్రి సమయంలో పెట్రోల్ కి వచ్చినప్పుడు పాఠశాలల వైపు వెళ్లి పరిశీలించాలని కోరుతున్నారు.




## శ్రీ లక్ష్మినరసింహ వైన్స్,శ్రీ సాయి వైన్స్ లను తొలగించాలి.

**హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎఫ్ఐ మంద శ్రీకాంత్.**

*శాయంపేట, జనవరి 17, ప్రభాతవార్త:*

శాయంపేట మండల కేంద్రంలో ఉన్నటువంటి శ్రీ లక్ష్మీనరసింహ వైన్స్ అలాగే కొప్పుల గ్రామంలో ఉన్నటువంటి శ్రీ సాయి వైన్స్ ల ను వెంటనే తొలగించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు.శుక్రవారం రోజున పరకలలో ఎక్సైజ్ ఆఫీస్ లో సీఐ తాతాజీకి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ చట్ట ప్రకారం ప్రభుత్వ నియమా నిబంధనలు పాటించకుండా పబ్లిక్ ఏరియాలో ప్రజలు విద్యార్థులు వాహనదారులు తిరిగే రహదారికి అనుకొని వైన్స్ షాపులు పెట్టి నడుపుతున్నారన్నారు. దీనివలన మందు బాబులు నటి రోడ్డుపై వాహనాలు నిలిపి త్రాగుతూ ప్రజలకు విద్యార్థులకు వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తున్నారన్నారు.అలాగే ఈ వైన్స్ షాపులు చట్ట ప్రకారం ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం లేవన్నారు అంతే కాకుండా ట్రాలీ ఆటోలో మండలలోని అన్ని గ్రామాలలో మొత్తం దొంగ చాటుగా బీర్లు మందు సరఫరా చేస్తున్నారన్నారు దీనివలన గ్రామాల్లో ఉండే యువత విద్యార్థులు త్రాగుడుకి అలవాటు పడి తప్పుడు మార్గంలో వెళ్లే పరిస్థితి ఉంది అన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి చట్టా ప్రకారం చర్యలు తీసుకొని పబ్లిక్ ఏరియాలో ఉన్న వైన్ షాప్ లను తొలగించాలన్నారు లేదంటే హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు కలిసి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు మడికొండ ప్రశాంత్, బొచ్చు ఈశ్వర్, గణేష్, పవన్ పాల్గొన్నారు.






## రెండు గ్రామాల సరిహద్దులు ఏర్పాటు చేయాలి

### ఎంపీడీవో,తహసిల్దార్,సిఐ కి ఫిర్యాదు..

*పరకాల జనవరి 17 (ప్రభాత వార్త )*

పరకాల నియోజకవర్గ పరిధిలోని ఆత్మకూర్ మండలం కటాక్షపురం, మమ్మద్ గౌస్ పల్లి గ్రామాలు కలిసి ఉన్నాయి. వాటి సరిహద్దులను ఏర్పాటు చేయాలని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. శుక్రవారం



ఆత్మకూరు మండలం కటాక్ష పురం గ్రామస్తులు ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డికి, తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డికి, సీఐ సంతోష్ లకు సరిహద్దులు ఏర్పాటు చేసి రెండు గ్రామాల మధ్య గొడవ జరగకుండా నివారించాలని ఫిర్యాదు చేశారు. అంత్యక్రియలు నిర్వహించే క్రమంలో కటాక్ష పురం, గ్రామస్తులకు మమ్మద్ గౌస్ పల్లి గ్రామస్తులు వచ్చి నిర్వహిస్తుండడంతో రెండు గ్రామాల దళితుల పట్ల నిత్యం గొడవ జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు.ఈ విషయాన్ని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని కటాక్షపురం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి రెండు గ్రామాల సరిహద్దులు ఏర్పాటు చేయాలని కోరారు.

## టీఎస్ యుటిఎఫ్ గోడ పత్రిక ఆవిష్కరణ

*ప్రభాతవార్త హనుమకొండ (విద్యా విభాగం) జనవరి17:*

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) హనుమకొండ జిల్లా శాఖ రూపొందించిన గోడపత్రిక జనతా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కంచర్ల సుధీర్ కుమార్ శుక్రవారం ఆస్పత్రి ఆవరణలో జరిగిన సమావేశంలో ఈ మేరకు గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుధీర్ కుమార్ మాట్లాడుతూ విద్యారంగం, ఉపాధ్యాయులకు టీఎస్ యుటిఎఫ్ చేస్తున్న పోరాటాలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి బాధ్యులు రాజేష్ టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు డి కిరణ్ కుమార్, టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ రవీందర్ రాజు, పెండెం రాజు జిల్లా కార్యదర్శులు సిఎస్ఆర్ మల్లిక్ , చంద్రయ్య, మెరుగు ప్రసన్నానంద్ తదితరులు పాల్గొన్నారు



# ఇందిరా జలప్రభ పథకంలో ఎస్సీ రైతులకు కూడా అవకాశం కల్పించాలి

సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు
మార్షల్ దుర్గం నగేష్

**వెంకటాపురం అర్బన్: ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా జలప్రభ పథకం ప్రవేశపెడుతూ ఎస్టీ రైతులకు 100 సబ్సిడీతో వ్యవసాయ పంప్ సెట్లు సోలార్ తో 6 లక్షల వ్యయంతో నిర్మిస్తున్నందుకు సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ హర్షం వ్యక్తం చేశారు. . ఈ మేరకు శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపురం మండలం లోని బెస్త గూడెంలో ఏర్పాటుచేసిన నేతకాని కులస్తుల అత్యవసర సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ జలప్రభ స్కీమ్ఖిలో భాగంగా గిరిజన రైతులకు రేవంత్ సర్కార్ 100 శాతం సబ్సిడీతో సోలార్ పంపుసెట్లు ఇవ్వనుందని, ఫారెస్ట్ రైట్స్ యాక్ట్ కింద 4 ఎకరాల్లోపు భూములు సాగు చేస్తున్న 2.30 లక్షల మందికి బోరు వేసేందుకు, మోటార్‌కు అయ్యే ఖర్చును కూడా అందించనుందని తెలిపారు. ఒక్కో రైతు యూనిట్ ఖర్చు రూ.6 లక్షలుగా నిర్ణయించినందుకు సంతోషిస్తున్నా మన్నారు. కానీ వందల ఏళ్లుగా తాతల ముత్తాతల కాలం నుండి ఎస్టీలతో మమేకమై నివసిస్తున్న ఎస్సీలకు భూమిపై హక్కులు లేవని,



రాజకీయ రిజర్వేషన్ లేదని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేవని తద్వారా దళిత సమాజం అన్ని విధాలుగా అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ రైతులంతా చిన్న సన్న కారు రైతులేనని వారికి భూమిపై హక్కులు కల్పిస్తూ ఇంద్రజల ప్రభ పథకం వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నేతకాని సంఘం నాయకులు రామటెంకి నవీన్, జాడి వెంకటేశ్వర్లు, రామటెంకి జానకిరావు, జిమిడి దుర్గయ్య పాల్గొన్నారు

# ఏకగ్రీవంగా తెలంగాణ మెడికల్ మరియు హెల్త్ ఫోరమ్ ములుగు జిల్లా ఎన్నికలు.




అధ్యక్షులుగా వి. ఉదయ్ కుమార్ రెడ్డి, కార్యదర్శిగా సిహెచ్. భాస్కర్

**ములుగు, జనవరి 16, ప్రభాతవార్త :** టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు శ్రీ పోలురాజు గారి ఆధ్వర్యంలో తెలంగాణ మెడికల్ మరియు హెల్త్ ఫోరం ఎన్నికలు టిఎన్జీవోస్ భవన్ ములుగు నందు నిర్వహించారు. ఎన్నికల అధికారిగా శ్రీమతి మేడి చైతన్య, జిల్లా కార్యదర్శి వ్యవహరించారు. ఫోరమ్ అధ్యక్షులుగా శ్రీ వి. ఉదయ్ కుమార్ రెడ్డిగారు కార్యదర్శిగా శ్రీ సిహెచ్. భాస్కర్ గారు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. వి సదానందం కోశాధికారి, పి భూపాల్ రెడ్డి అసోసియేట్ ప్రెసిడెంట్, జె. దేవేందర్, ఎస్ .భాస్కర్, షమా పర్వీన్ వైస్ ప్రెసిడెంట్స్, డి.రవి, బి .వెంకన్న, జి .పద్మావతి జాయింట్ సెక్రెటరీలు, బి . హరిహరనాథ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ,పి. నర్సింగరావు స్పోర్ట్స్ సెక్రటరీ,ఎం .రాజయ్య కల్చరల్ సెక్రటరీ,కే .మహేష్ ఆఫీస్ సెక్రటరీ, ఎన్. శ్రీకర్, బి. రంజిత్, ఎస్. శ్యాంసుందర్, ఏం. రవళి, ఐ. అశోక్ కుమార్ ఈసీ మెంబర్స్ గా ఎన్నుకోబడినారు. జిల్లా అధ్యక్షులు పోలురాజు సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఫోరం సభ్యులతో కలిసి టీఎన్జీవో భవన్లో సభ్యులందరితో మాట్లాడుతూ ఫోరం యొక్క సమస్యలన్నీ తమ దృష్టికి తీసుకురావాలని, కేంద్ర కమిటీ సహకారంతో అన్ని త్వరగా పరిష్కారమయ్యేలాగా సహకరిస్తానని తెలిపారు.

# ఏకగ్రీవంగా తెలంగాణ నీటిపారుదల శాఖ ఫోరం ములుగు జిల్లా ఎన్నికలు.

అధ్యక్షులుగా టీ.ప్రదీప్, కార్యదర్శిగా బి.శ్రీధర్ రావు .

**ములుగు, జనవరి 16, ప్రభాతవార్త :** టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు శ్రీ పోలురాజు గారి ఆధ్వర్యంలో తెలంగాణ నీటిపారుదల శాఖ ఫోరం ఎన్నికలు టిఎన్జీవోస్ భవన్ ములుగు నందు నిర్వహించారు. ఎన్నికల అధికారిగా శ్రీమతి మేడి చైతన్య, జిల్లా కార్యదర్శి వ్యవహరించారు. ఫోరమ్ అధ్యక్షులుగా శ్రీ టీ. ప్రదీప్ గారు కార్యదర్శిగా శ్రీ బి. శ్రీధర్ రావు గారు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఎ .రామ్ గోపాల్, అసోసియేట్ ప్రెసిడెంట్గా, బి. అశోక్, ట్రెజరర్ , వైస్ ప్రెసిడెంట్ శ్రీ జి నాగార్జున, శ్రీ ఎస్.అనిల్ కుమార్ వైస్ ప్రెసిడెంట్ ఉమెన్ శ్రీమతి పి శ్రీవాణి, జాయింట్ సెక్రెటరీస్ శ్రీ జి రఘు ప్రసాద్, డ్రీ. ప్రసాద్, శ్రీమతి జి. జైసింతా, ఆర్గనైజింగ్ సెక్రటరీస్ ఏ. కవిత, శ్రీ కే. హేమంత్ కుమార్, పబ్లిసిటీ సెక్రటరీ పి. హరికృష్ణ కోనర్, కల్చరల్ సెక్రెటరీగా కె .ముత్తయ్య స్పోర్ట్స్ సెక్రెటరీగా



పి. యశ్వంత్ కుమార్, ఈ.సీ మెంబర్లుగా ఎన్ హరి సింగ్, నరేష్, శంకర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. జిల్లా అధ్యక్షులు పోలురాజు గారు ఎన్నుకోబడిన సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఫోరం సభ్యులతో కలిసి టీఎన్జీవో భవన్లో సభ్యులందరితో మాట్లాడుతూ ఫోరం యొక్క సమస్యలన్నీ తమ దృష్టికి తీసుకురావాలని, కేంద్ర కమిటీ సహకారంతో అన్ని త్వరగా పరిష్కారమయ్యేలాగా సహకరిస్తానని తెలిపారు.

# మానుకోట జైత్రయాత్ర ను జయప్రదం చేయండి.

చంటి.భద్రయ్య టి యు ఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి.



**ములుగు, జనవరి 16, ప్రభాత వార్త :** ఈ నెల 19 న మానుకోట లో జరుగు తెలంగాణ ఉద్యమ కారుల జైత్రయాత్ర ను జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ములుగు జిల్లా ప్రధానకార్యదర్శి చంటి భద్రయ్య ఒక ప్రకటనలో కోరారు.ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాలయాపన చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఏర్పడి యేడాది గడిచిన 250 గజాల ఇంటి స్థలం ఇవ్వడానికి మనసు రావడం లేదని అన్నారు. తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులు తిరిగి తమ హక్కుల కోసం మరో పోరాటం చేయాల్సి రావడం విచారకరమని అన్నారు. ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని,ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని కోరారు.ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి వెంటనే ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులు అందరు తప్పనిసరిగా అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

# ఐటీడీఏ పీవో కి వినతి పత్రం ఇచ్చిన ఎల్హెచ్పిఎస్ నాయకులు.

ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,

కొడకండ్ల మండల కేంద్రంలోని ఎస్టి హాస్టల్ ఆశ్రమ పాఠశాలను ఏర్పాటు చేయాలని,ఐటిడిఏ పిఓ ను కలిసి వినతి పత్రం ఇచ్చిన లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీను నాయక్, జనగామ జిల్లా అధ్యక్షుడు గుగులోతు వీరేశ్ నాయక్, కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కొడకండ్ల మండలంలో ఎస్టి బాయ్స్ హాస్టల్ ఆశ్రమ పాఠశాలగా ఉండేదని, కొంతమంది అధికారులు కావాలనే దాన్ని తొలగించడం జరిగిందన్నారు. మళ్లీ ఆశ్రమ పాఠశాలగా కొనసాగించాలని కోరడం జరిగింది దీనికి ఐటీడీఏ పీవో సానుకూలంగా స్పందించారన్నారు.మళ్లీ కొనసాగించాలని అధికారులను ఆదేశించారు.






# మత్తు పదార్థాల నుండి విద్యార్థులను కాపాడాలి.

అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్.మహేందర్ జి.



**ములుగు జిల్లా ప్రభాత వార్త,** శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై ఎక్సైజ్, పోలీస్ సహా వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.మత్తు పదార్థాల వినియోగం బారిన పడకుండా విద్యార్థులను కాపాడాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి. ఎక్సైజ్, పోలీసు అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో కళాశాలలు, వివిధ వసతి గృహాలను సందర్శించాలని అన్నారు. అక్కడ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి విద్యార్థులు పెడదోవ పట్టకుండా చూడాలని పేర్కొన్నారు.జిల్లాలో గంజాయి, డ్రగ్స్ వాడకం పూర్తిగా నిరోధించాలని సూచించారు. ఎక్కడైనా,ఎవరైనా డ్రగ్స్ వినియోగించినట్లు తేలితే వారికి డి అడిక్షన్ సెంటర్ లో కౌన్సిలింగ్ ఇప్పించాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ లు, ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల ప్రవర్తనను పరిశీలించాలని సూచించారు.ఏవైనా అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిసిఆర్బీ డి ఎస్ పి కిషోర్, ఆంటీ నార్కోటిక్ డి ఎస్ పి సైదులు, కలెక్టరేట్ కార్యాలయ సూపర్ ఇండెంట్ మహేష్ బాబు, డి ఈఓ పాణిని, డిఐఓ, సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# నకిలీ మీసేవ వెబ్ సైట్ పట్ల జాగ్రత్త

జిల్లా ఈడిస్ట్రిక్ట్ మేనేజర్ సమాజి దేవేందర్



**ములుగు, జనవరి 16, ప్రభాతవార్త :** ప్రభుత్వం కొత్త మీసేవ సెంటర్లను ఏర్పాటు చేయబోతుందని, అందుకు మీసేవ వెబ్ సైట్ లింక్ ద్వారా నమోదు చేసుకోవాలని వస్తున్న అసత్య ప్రచారాన్ని నమ్మి మోస పోవద్దని జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే మీసేవ సెంటర్ నిర్వాహణ కోసం దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సందేశం పంపుతూ మోసగాళ్ల నకిలీ మీసేవ పోర్టల్ ను కూడా రూపొందించారని తెలిపారు. ఆ పోర్టల్ లో నమోదు చేసుకోవాల్సిందిగా సందేశం పంపుతున్నారని, ఈ విషయమై కేసు నమోదై దర్యాప్తు జరుగుతోందని, నకిలీ వెబ్ సైట్ ను బ్లాక్ చేయడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఈ నకిలీ వెబ్ సైట్ కి ఎలాంటి వ్యక్తిగత సమాచారమూ ఇవ్వవద్దని, డబ్బులు చెల్లింపు చేసి మోసపోవద్దని ఆయన తెలిపారు.

# పురుగు మందు తాగి యువకుడు మృతి



**ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం) ప్రభాతవార్త,** వ్యక్తిగత కారణాలతో పురుగుమందు సేవించి యువకుడు మృతి చెందిన ఘటనతో వెంకటా పురం మండల కేంద్రంలో విషాదఛాయలు నెలకొన్నాయి. విషయం పూర్వపరాల్లోకి వెళితే పానెం.నవసందీప్ (20) వెంకటాపురం గ్రామంలో ఉండే యువకుడు తన వ్యక్తిగత కారణాల కారణంగా 15.01.2025 నాడు రాత్రి గుర్తుతెలియని పురుగుల మందు సేవించాడు. విషయం గమనించిన కుటుంబ సభ్యులు అతనిని వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమిస్తున్న క్రమంలో అక్కడి నుండి ఎంజీఎం కి, ఆ తర్వాత కొత్తగూడెం ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించగా, చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందాడు. ఈ విషయంపై తన తండ్రి అయిన పానేం వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెంకటాపురం ఎస్ఐ తెలిపారు.

# జ్యోతిబాపూలే ఓవర్సీస్ పథకం పెండింగ్ లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలి

స్ప్రింగ్ సీజన్ సమీపిస్తుండటంతో ఆందోళనలో విద్యార్థులు.

ప్రభుత్వ సహాయం మీద ఆధారపడి చదివే విద్యార్థులు భవిష్యత్తు ప్రశ్నార్థకం.

విదేశీ విద్యలో పెద్ద రాష్ట్రాలతో మన రాష్ట్ర విద్యార్థులు పోట పోటీ పడుతున్న పూర్తి స్థాయిలో కొరవడిన ప్రభుత్వ సహాయం.

**గోవిందరావుపేట ప్రభాతవార్త** జ్యోతిబాపూలే వెనుకబడిన వర్గాల యువత విదేశీ విద్యా పథకం ప్రభుత్వం నీరుగాడ్చే ప్రయత్నం చేస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద నాయక్ అన్నారు. శుక్రవారం నాడు గోవిందరావుపేట బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు లకావత్ నరసింహా నాయక్ అధ్యక్షతన చాల్వాయి గ్రామంలో సమావేశం ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ హాజరై మాట్లాడుతు, పెండింగ్ లో ఉన్న 40 వేల కోట్ల రూపాయల వెంటనే చెల్లించాలని, వెనుక బడిన వర్గాల జ్యోతిబాపూలే ఓవర్సీస్ పథకానికి సంబంధించిన పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. 2016 సంవత్సరంలో వెనుకబడిన వర్గాల విద్యార్థులు విదేశాలలో మాస్టర్స్,పీజీ ,పీహెచ్డీ,ల ఉన్నత చదువుల కొరకు మాజీ ముఖ్యమంత్రి కేసీయార్ మహాత్మ జ్యోతిబా ఓవర్సీస్ పథకాన్ని ప్రారంభించారని,ఈ పథకం ద్వారా అమెరికా,బ్రిటన్, ఆస్ట్రేలియా,జర్మనీ,ఐర్లాండ్, ఫ్రాన్స్ ,రష్యా,సింగపూర్ మరియు ఇతర దేశాలలో చదువుకునే విద్యార్థులకు 20 లక్షలు(రెండు విడతల్లో) ప్రతి విద్యార్థికి ఉపకార వేతనం అందించే విధంగా ఆనాడు ఈ పథకాన్ని గత ప్రభుత్వం ప్రవేశపెట్టిందిని. మహారాష్ట్ర,పంజాబ్ రాష్ట్రలలో విదేశీ విద్య అభ్యసించే వారిలో 12 ఉండగా కొత్త రాష్ట్రమైన తెలంగాణ సైతం 7 సమానంగా రాష్ట్రాలతో పోటీపడిందని నేడు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలు 15 అత్యధికంగా భారతదేశంలోనే విదేశీ విద్యను అభ్యసించే విద్యార్థుల్లో ముందడుగులో ఉన్నారని గుర్తు చేస్తూ కానీ ప్రభుత్వం వారికి కావలసినటువంటి వసతులు గాని విదేశీ విద్య సహాయం లో గాని అందించడంలో అలసత్వం చేయడం సబబు కాదు అన్నారు. అంతేకాకుండా అందువల్ల విదేశీ విద్యను అభ్యసించే బడుగు బలహీన వర్గాల విద్యార్థులు నష్టపోయే పరిస్థితి ఉంది అని, ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం మన



రాష్ట్రంలో వివిధ కులాలవారీగా ఎస్సీ100 నుండి 500,శిగి 100 నుండి 500, బీసీ 300 నుండి 800 వరకు,ముస్లిం 500 వరకు విద్యార్థుల కోటాను పెంచాలని మొత్తంగా 1100 నుండి 2300 వరకు పెంచాలని అధికారులను,ప్రభుత్వాన్ని ఆయనడిమాండ్ చేశారు.ప్రతి ఏడాది ప్రభుత్వం 300 మంది విద్యార్థులకు విదేశీ విద్య సహాయం చేస్తుండగా అందులో 30 మంది వెనుకబడిన విద్యార్థులకు ఉచితంగా ఓవర్సీస్ పథకాన్ని అందిస్తుంది. ప్రతి ఏడాదిలో రెండు దఫాలుగా విదేశీ విద్యను అభ్యసించడానికి విద్యార్థులు దరఖాస్తులు చేసుకుంటారు మొదటగా మార్చ్ నెలలో స్ప్రింగ్ సీజన్లో,రెండో విడతగా పాల్ సీజన్ కు అక్టోబర్ నెలలో విదేశీ విద్య కోసం విద్యార్థులు దరఖాస్తులు చేసుకుంటారు. మొదటి విడత దరఖాస్తులు చేసుకోవడానికి సమయం సమీపిస్తున్న ప్రభుత్వం తగు చర్యలు తీసుకోలేదని అన్నారు దీనివల్ల రాష్ట్రంలో ఉన్న బడుగు బలహీన వర్గాల విద్యార్థులు విదేశీ విద్యకు దూరమయ్యే పరిస్థితి ఉంది అని ముఖ్యంగా ప్రభుత్వ సహాయ మీద ఆధారపడి విదేశీ విద్యను అభ్యసించే విద్యార్థులు వాళ్ళ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు.కావున ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్లో ఉన్న బకాయిలను చెల్లించి విదేశీ విద్యను అభ్యసించే విద్యార్థుల కొరకు తక్షణ చర్యలు తీసుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో చల్వాయి గ్రామ పార్టీ అధ్యక్షులు నాం పూర్ణ చందర్,మాజీ సర్పంచ్ ఈసం సమ్మయ్య,రెండ్ల శ్రీను,బొల్లం ప్రసాద్,సత్తు భద్రయ్య,కను కుంట్ల జ్యోతి,పూసల మంజుల,బొడిగే రఘు,తాటి పెల్లి రాజు,సత్తు వినోద,రాజు,శ్రీను,కనుకయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.




## గ్రామాలలో ప్రభుత్వం ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టివ్వాలి

ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని దళారీల మాటలు ప్రజలు నమ్మవద్దు

ఇందిరమ్మ లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలి

.సిపిఎం మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి



**గోవిందరావుపేట ప్రభాతవార్త** గ్రామాలలో ప్రభుత్వం ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టి ఇవ్వాలని,ఇందిరమ్మ లబ్ధిదారులను గ్రామ సభల ద్వారా పారదర్శకంగా ఎంపిక చేయాలని, ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని మండలంలో దళారీలు తయారయ్యారని, వారి మాటలు ప్రజలు నమ్మవద్దని సిపిఎం పార్టీ గోవిందరావుపేట మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం కడారి నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఆర్భాటం చేస్తుందని అన్నారు. వేలాదిమంది నిరుపేదలు ఇండ్లు ఇంటి స్థలాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లో ప్రభుత్వం ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టించి ఇవ్వాలని అదేవిధంగా అద్దె ఇండ్లలో నివసిస్తున్న వారికి ప్రభుత్వం ఇంటి స్థలం కేటాయించి ఇల్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంద్రమ్మ కమిటీల పేరుతో అక్రమాలు జరిగే అవకాశం ఉన్నదని ఆయన ఆరోపించారు. కొంతమంది దళారీలు ఇందిరమ్మ ఇండ్ల ఇప్పిస్తామని ప్రజలకు మాయమాటలు చెబుతూ పబ్బం గడుపుకోవటం కోసం ప్రయత్నిస్తున్నారని వారి మాటలను ఎవరు నమ్మవద్దని ఎవరికి ఎలాంటి డబ్బులు ఇవ్వవద్దని మల్లారెడ్డి సూచించారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు అంబాల మురళి, ముమ్మడి ఉపేంద్రచారి, తీగల ఆదిరెడ్డి, గొంది రాజేష్ ,కొటెం కృష్ణారావు, సామ చంద్రారెడ్డి, ఎస్డి అంజాద్, గుండు రామస్వామి, గుండు లేనిన్, మంచాల కవిత, కందుల రాజేశ్వరి,కన్నోజుసదానందం కొలెపాక మహేందర్ పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో ర్యాలీ

వాహనదారులకు ఉచితంగా హెల్మెంట్ ల పంపిణీ

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ



**ప్రభాతవార్త ఏటూర్నాగారం:** జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం పోలీసుల ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన మరియు ఆటోల ర్యాలీని స్థానిక ఏఎస్పి శివం ఉపాధ్యాయ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండు నుండి వై జంక్షన్ వరకు వాహనాల ర్యాలీలో ట్రాఫిక్ నిబంధన పాటిస్తూ హెల్మెట్ ధరించి విలువైన ప్రాణాలు కాపాడుకోండి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వై జంక్షన్ నందు ఏర్పాటుచేసిన సమావేశంలో ఏఎస్పీ మాట్లాడుతూ రోడ్డు భద్రత మహోత్సవాల్లో భాగంగా రోడ్డు ప్రమాదాలపై పలు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు .హెల్మెట్ ధరించకుండా అతివేగంగా డ్రైవింగ్ చేయడం వల్ల మరియు మద్యం



సేవించి వాహనాలు నడపడం వలన అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు రోడ్డు ప్రమాదాల నివారణకు యువత మద్యం కు దూరంగా ఉండాలని సూచించారు .వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించి తమకు తాను రక్షించుకోవాలని సూచించారు . అనంతరం పలువురు మాట్లాడుతూ వ్యాపారస్తులు రోడ్లను ఆక్రమించి రోడ్లపైనే తమ వ్యాపారాన్ని నిర్వహించడం ద్వారా ట్రాఫిక్ జామై రోడ్డు కనిపించకుండా పోయి పలు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా వ్యాపారస్తులు ఆక్రమించిన వాటిని తొలగించి రోడ్డు ప్రమాదాలు నివారించాలని సూచించారు. అనంతరం ద్విచక్ర వాహనదారులకు ఏ ఎస్ పిచేతుల మీదుగా ఉచితంగా హెల్మెట్లనుపంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాస్ ఎస్ఐ తా జుద్దీన్ కాంగ్రెస్ నాయకులు ద్విచక్ర వాహనదారులు ఆటో డ్రైవర్లు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యాకూబ్ షావలి దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు.

*మంగపేట జనవరి17, ప్రభాత వార్త*

మంగపేట మండలంలోని ఉరుస్ పండుగ సందర్భంగా యాకూబ్ షావలి దర్గా కమిటీ వారి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా విచ్చేసి యాకూబ్ షావలి దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అనంతరం మత పెద్దలు దర్గా కి సంబం ధించిన పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తేగ సమస్యలన్నీ పరిష్కరిస్తా మని హామీ ఇచ్చిన ..పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమానికి ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ రోడ్డు భద్రత వార్షికోత్సవాల్లో భాగంగా వాహనదారులకు అవగాహన

పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్

**గోవిందరావుపేట ప్రభాతవార్త** జాతీయ రోడ్డు భద్రత వార్షికోత్సవాల్లో భాగంగా ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం నాడు గోవిందరావుపేట మండలంలో లారీ యూనియన్ ఆఫీసులో ఓనర్లకి డ్రైవర్లకు పసర



ఎస్ఐ కమలాకర్ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి లారీలను నడప వద్దని, అతివేగం ప్రమాదకరమని లారీ ఓనర్లకి, డ్రైవర్లకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ,మద్యం సేవించి లారీలను నడప రాదని వాహనాలలో పరిమితికి మించి ఇసుకను తీసుకెళ్లరాదుని, హైవేలపైన లారీలను నిలప రాదని అన్నారు. వాహనాలను ఎక్కువ వేగంతో నడపవద్దని అతివేగం ప్రమాదకరమని, రాష్ అండ్ నెగ్లిజెన్సీ డ్రైవింగ్ ప్రమాదకరమని, చౌరస్తాలలో, సెంటర్లలో రోడ్లమీద లారీలు వెళ్లేటప్పుడు నెమ్మదిగా వెళ్లాలిని. లారీలను నడిపేటప్పుడు మొబైల్ మాట్లాడరాదుని, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించుకోవచ్చుని, డ్రైవింగ్ చేసేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని అన్నారు. నిబంధనలు పాటించేవారు రోడ్లపై సురక్షితంగా ప్రయాణించగలరని డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఫోన్ వాడకూడదని, అవగాహన కల్పించామని పసర ఎస్ఐ అచ్చు కమలాకర్ తెలిపారు.

## సర్వే నమోదును పరిశీలించిన పీడీ

చెన్నారావుపేట, జనవరి 17, (ప్రభాతవార్త)

లబ్ధిదారుల ఎంపిక సర్వే నమోదు ప్రక్రియను డీఆర్డీవో పీడీ శుక్రవారం పరిశీలించారు. చెన్నారావుపేట మండలంలోని ఉపాధిహామీ



కార్యాలయానికి ఆకస్మికంగా సందర్శించారు. ఆత్మీయ భరోసాలోని లబ్ధిదారుల ఎంపిక ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియ ఎలా చేస్తున్నారో తెలుసుకున్నారు. లబ్ధిదారుల ఆన్‌లైన్ చేయూ విధానాన్ని పీడీ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ గ్రామాల వారిగా వచ్చిన లబ్ధిదారుల జాబితాను జాప్యం లేకుండా నమోదు చేయాలన్నారు. వీటితో పాటే ఈ కార్యక్రమానికి సంబంధించినవ పలు అంశాలను పీడీ సిబ్బందికి సూచించారు. తప్పిదాలు లేకుండా నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో అరుణ, తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లో అధికారుల బృందం సర్వే ప్రక్రియ కొనసాగించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

చెన్నారావుపేట, జనవరి 17, (ప్రభాతవార్త)

మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో మృతుని కుటుంబానికి పలువురు ఆర్థిక సహాయం అందించారు. గ్రామానికి చెందిన కలకొండ లక్ష్మణమూర్తి ఇటీవల బ్రెయిన్స్ సమస్యతో మరణించారు. దీంతో గ్రామానికి చెందిన



కొంత మంది యువకులు వాట్సాప్ ద్వారా స్పందించి ముందుకు వచ్చారు. వచ్చినటువంటి రూ.10వేల వారి కుటుంబానికి శుక్రవారం అందించారు. ఇట్టి కార్యక్రమంలో కూస రవికుమార్, ఎరుకల రాజ్‌కుమార్, పెండ్లి మల్లయ్య, విజేందర్, మహేందర్, రాజ్‌కుమార్, కుమారస్వామి, మధు తదితరులు పాల్గొన్నారు.

**స్నేహితుల ఆధ్వర్యంలో....**

మృతుడు లక్ష్మణమూర్తితో పాటు చదువుకున్న పదో తరగతి పూర్వ విద్యార్థులు స్నేహితుడి మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. తమవంతు సహాయంగా వారి కుటుంబానికి ఒక క్వింటా బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో చింతకాయల మల్లయ్య, నాంపల్లి సంపత్, గోశాల వీరస్వామి, కందికట్ల ఆనంద్, నాంపల్లి శ్రీనివాస్, ఒంటరి రాములు, లక్క స్వామి, మేకల సదానందం, కుండె కోటేశ్వర్, ఆటకళ్ల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దర్గా ఉత్సవాలు

### -ప్రత్యేక పూజలు చేసిన ఎస్ఐ

దుగ్గొండి, జనవరి 17, (ప్రభాతవార్త)

మండలంలోని తిమ్మంపేట, గుండం చెరువు కట్టపై ఉన్న సయ్యద్ యాకుబ్‌సావలి బాబా దర్గాలో శుక్రవారం ఉత్సవాలు జరుగగా ఎస్ఐ నిలోజు వెంకటేశ్వర్లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. దర్గా ఉత్సవాల్లో డివిజన్‌లోని వివిధ మండలాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నిర్వాహకుడు సాదిమ్‌షేక్ జబ్బర్ సారథ్యంలో గురువారం రాత్రి దర్గా వేడుకలు జరుగగా శుక్రవారం దీపారధ, మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రహీమ్, తారుక్, ప్రదీప్, పోలీసులు, రాజశేఖర్, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు బియ్యం అందజేత

దుగ్గొండి, జనవరి 17, (ప్రభాతవార్త)

మండలంలోని మర్రిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కుక్కముడి సదానందం కుమారుడు కుక్కముడి రమణకుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఇదే గ్రామానికి చెందిన మాస రాజు తండ్రి సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మృతుల కుటుంబాలను నర్సంపేట



బ్లాక్ కాంగ్రెస్ యూత్ వర్కింగ్ అధ్యక్షులు ద్యాగం శివాజీ శుక్రవారం కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఒక్కొక్కరికి 50 కేజీల బియ్యం చొప్పున ఒక క్వింటా బియ్యం అందజేశారు. ఈ పరామర్శలో నాయకులు, చింత రాజ్‌కుమార్, రాదారపు వనయ్య, సాదు చిన్న రాజయ్య, పులి స్వామి, కుక్కముడి సాంబయ్య, మైదం ఐలయ్య, చిన్న బుచ్చిరెడ్డి, ద్యాగం నర్సింగం, గట్ల చంద్రమౌళి, చెవ్వని పెద్దరాజు, రాదారపు భిక్షపతి, రవితేజ, చిరంజీవి, బోయిని రంజిత్, అల్లాపురం ప్రదీప్, పొన్నాల మైపాల్, శివాజీ, కుక్కముడి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## దీక్షకుంట్ల గ్రామంలో ఉచితపశువైద్య శిబిరం

నెక్కొండ, జనవరి 17, (ప్రభాతవార్త)

మండలంలోని దీక్షకుంట్ల గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, దూడల ప్రదర్శనను స్థానిక పశువైద్య అధికారి డా.మమత ఆధ్వర్యంలో



నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడదూడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ అందుబాటులో ఉన్నదని దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరంలో 70 పశువులు రాగా 28 ఎదకు రాని పశువులకు 19 దూడలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. 6 పాడిపశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు 3 గేదెలకు చూడి పరీక్షలు, 14 పశువులకు సాధారణ చికిత్సలు చేశారు. ఈ వైద్యశిబిరంలో ఏరియా గోపాలమిత్ర సూపర్వైజర్ కె.రఘువీర్, గోపాలమిత్రలు రావుల రాజు, ఎస్.రామరాజు, ఎన్.బిక్షపతి, గ్రామ పాడి రైతులు పాల్గొని విజయవంతం చేశారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు

నెక్కొండ, జనవరి 17, (ప్రభాతవార్త)

మండలంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ కమలహాసన్‌రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా డిప్యూటీ కమీషనర్ అంజన్‌రావు ఆదేశాల మేరకు శుక్రవారం వరంగల్ రూరల్ జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో నెక్కొండ మండల చెరువు, ముందరితండాలో విస్తృతమైన దాడులు నిర్వహించారు. ఈ దాడులలో నాలుగు కేసులు నమోదు చేసి ఒక ద్విచక్ర వాహనం, ఒక మొబైల్‌ఫోన్, 30 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని 2400 లీటర్ల చెక్కెర పానకాన్ని ధ్వంసం చేశారు. ఈ దాడులలో వరంగల్ ఎన్ఫోర్స్మెంట్ వరంగల్ అర్బన్ డీటీఎఫ్, నెక్కొండ పోలీసులు పాల్గొన్నారు.



## స్వతంత్ర సమర యోధుల త్యాగాలు మరువలేనివి...

### హన్మకొండ ఎమ్మెల్యే నాయిని..

హన్మకొండ బ్యూరో.. జనవరి 17. (ప్రభాత వార్త)

స్వతంత్ర సమరయోధులను గౌరవించుకోవడం మనందరి కర్తవ్యమని, వారి త్యాగాలను చిరస్థాయిగా గుర్తుంచుకోవాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ లక్ష్యంతో బాలసముద్రం, హనుమకొండలోని జమలాపురం కేశవరావు ఆడిటోరియం భవనాన్ని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీమతి అశ్విని తానాజీ వాకాడే తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్వతంత్ర సమరయోధుల సేవలను గుర్తు చేస్తూ, వారికి ప్రత్యేకంగా కార్యాలయం కేటాయించాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే వివరించారు. గణతంత్ర దినోత్సవం నాటికి ఈ భవనాన్ని పూర్తి చేసి స్వతంత్ర సమరయోధుల సేవలకు గౌరవించుకునే విధంగా కృషి చేస్తామన్నారు. ఇది వరంగల్ జిల్లాలో స్వతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకునే ఒక చారిత్రక కార్యమని పేర్కొన్నారు. అనంతరం గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ మరియు ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం సంయుక్తంగా నిర్వహిస్తున్నటువంటి వర్మీ కంపోస్ట్ తయారీ విధానాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు ఈ వి శ్రీనివాస్ రావు,అధికారులు సిఎంఒహెచ్ రాజిరెడ్డి మున్సిపల్ ఈ ఈ సంతోష్ , ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ వివిధ శాఖ అధికారులు ప్రజ్వల్ సీఈవో పెద్దపల్లి రామ్మూర్తి ప్రాజెక్టు కోఆర్డినేటర్ అనుముల శ్రీనివాస్ ఎంఐఎస్ కోఆర్డినేటర్ రమేష్ వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

చెన్నారావుపేట, జనవరి 17, (ప్రభాతవార్త)

మండల కేంద్రం చెన్నారావుపేటలో మృతురాలి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. యూత్ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు



లక్క రాజు తల్లి లక్క కమలమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి నర్సయ్యగౌడ్ ఆధ్వర్యంలో మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట జిల్లా కార్యదర్శి మొగిళి వెంకటరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దెన రమేష్, తప్పెట రమేష్ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరె కుమారస్వామి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, నాయకులు బొంత శ్రీనివాస్, కుండె కుమారస్వామి తదితరులు ఉన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

### -ఏఈ హరిప్రసాద్

నల్లబెల్లి, జనవరి 17, (ప్రభాతవార్త)

నల్లబెల్లి మండల పరిధిలోని నల్లబెల్లి, నందిగామ, రంగాపురం, మూడుచెక్కపల్లి, మేడపల్లి, సబ్‌స్టేషన్ పరిధిలో నేడు ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ హరిప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ నర్సంపేట డివిజన్‌లోని లక్నెపల్లి సబ్‌స్టేషన్ వద్ద భారీ మరమ్మత్తులతో పాటు విద్యుత్ సిగ్నల్స్ కోసం చేసే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తద్వారా మండలంలోని అన్ని సబ్‌స్టేషన్‌ల పరిధిలోని ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ అంతరాయం జరుగుతుందన్నారు. మండల ప్రజలు విద్యుత్ శాఖ అధికారులకు సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

## వైభోగంగా త్రిశూల స్నానం పోటెత్తిన భక్తులు

### భక్తుల ఆయురారోగ్యాలతో త్రిశూల స్నానం

*భీమదేవరపల్లి జనవరి 17 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్దిగాంచిన వీరభద్రాలయంలో త్రిశూల స్నానం అర్చకులు వేదమంత్రాలతో వైభవంగా నిర్వహించారు. శుక్రవారం రోజున సంక్రాంతి పర్వదినాన వీరభద్ర బ్రహ్మోత్సవాల్లో భాగంగా అష్ట



భైరవ అర్చన నిత్యాపసానా రుద్రహోమం శక్తి ఊహమం మహా పూర్ణాహుతి అర్చకులు నిర్వహించి కుంభ ఉద్వాసన మహా కుంభాభిషేకం వీరభద్ర స్వామి పల్లేరం మేల తాళాల నడుమ భక్తుల కోలాహలంలో పవిత్ర పుష్కరుని చేర్చుకొని అర్చన నీరాజనా మంత్రపుష్పములు సమర్పించారు. త్రిశలేశ్వరుని పవిత్ర స్నానాలు ఆశించి దివ్యమంగళ



ఆశీస్సులతో శాంతి మంత్ర పూర్వకంగా చేసే స్నానములు త్రిశూల స్నానం అని భక్తుల ఆయురారోగ్యాలు పొందేందుకు త్రిశూల స్నానం నిర్వహిస్తారని అర్చకులు తెలిపారు. . ఆలయంలో నిర్వహించే బ్రహ్మోత్సవాల త్రిశూల స్నాన కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని త్రిశూలస్నాన దర్శనాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ కిషన్ రావు ఉత్సవ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ గుప్తా ఎలకతుర్తి సీఐ పులి రమేష్ స్థానిక ఎస్సై సాయి బాబు ఆలయ అర్చకులు ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## వరంగల్ నగరంలో రెండు రోజులు నీటి సరఫరా బంద్

### ప్రధాన పైప్ లైన్ లీకేజీ కి

### కొనసాగుతున్న మరమత్తు పనులు....

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

వరంగల్ నగరంలో రెండు రోజులు నీటి సరఫరా బంద్ కానుంది వరంగల్ దేశాయిపేట ఫిల్టర్ బెడ్ కు నీరు చేరే ప్రధాన పైపులైన్ కు పేరుకవాడ ప్రాంతం లోని పూల రంగయ్య కిరాణ దుకాణం వద్ద ఏర్పడ్డ లీకేజీ కి మరమ్మత్తు పనులు కొనసాగుతున్నందున నేడు రేపు (శని ఆదివారాల్లో)రెండు రోజుల పాటు నీటి సరఫరా జరగదని బల్దియా ఈ ఈ శ్రీ రామోజు శ్రీనివాస్ తెలిపారు. ఈ కారణం గా కేఎంసి వాటర్ ట్యాంక్ కంటి (ఐ హాస్పిటల్)దవాఖాన వాటర్ ట్యాంక్ రంగంపేట మట్టెవాడ కొత్తవాడ రామన్నపేట పోతన నగర్ హంటర్ రోడ్ ప్రాంతంలోని సంతోషిమాత కాలనీ గాయత్రి నగర్ శాయంపేట లోని కొంత ఏరియా లో రెండు రోజుల పాటు నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయా ప్రాంతల కు చెందిన ప్రజలు గమనించి సహకరించాలని ఈఈ కోరారు.

## వరంగల్ లో చైన్ స్నాచింగ్ కలకలం

*వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త*

వరంగల్ నగరంలో శుక్ర వారం మళ్లీ చైన్ స్నా చింగ్ కలకలం రేపింది. వరంగల్ గిర్మాజీపేట, రాధిక థియేటర్ సమీపంలో ఓ మహిళ మెడలో నుంచి రెండున్నర తులాల బంగారు పుస్తెలు గుర్తు తెలియని వ్యక్తి దొంగిలించి పరారయ్యాడు. వెంటనే అప్రమత్తమైన మహిళ సూర్య దేవర లక్ష్మి స్థానిక ఇంతే జార్గంజ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని సీసీ ఫుటేజ్ ఆధారంగా కేసు దర్యాప్తు నిర్వహిస్తున్న ఇంతేజార్ గంజ్ పోలీసులు తెలిపారు.

## మృతులకుటుంబాలను పరామర్శించిన.మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

*ప్రభాత వా ర్తఎల్కతుర్తి*

మండలంలోని జీలుగుల జగన్నాథ్ పూర్ దామెర మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను





పరామర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మంత్రి మాట్లాడుతూ దామెర గ్రామంలో మాజీ మండల పరిషత్ వైస్ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కడారి సదానందం తండ్రి. తల్లి ఒకే వారంలోమృతి చెందడం బాధాకరమని ఈ సందర్భంగా కుటుంబాలకు ప్రగడ సంతాపం తెలిపారు అదేవిధంగా మండల కేంద్రంలో రమేష్ భార్య మృతి చెందడం బాధాకరమని ఈ సందర్భంగా అన్నారు వారితోపాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి సంతాజీ శ్రీకాంత్ ముప్పు మహేందర్ శనిగరం వెంకటేష్ రామ్ సింగ్ ఎడ్ల మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు....

## ఎన్ ఎస్ యు ఐ పోస్టర్ ఆవిష్కరణ..

### ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్..

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రం అంబెడ్కర్ కూడలి లో గౌరవ రాష్ట్ర రవాణా బీసీ




సంక్షేమ శాఖ మాత్యులు గారిచే హన్మకొండ జిల్లా ఎన్ ఎస్ యు ఐ పోస్టర్ ను ఆవిష్కరింపజేసినారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి మాజీ అధ్యక్షులు సంతాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ మాజీ యూత్ అధ్యక్షులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమానికి కాకతీయ యూనివర్సిటీ నుండి విద్యార్థి సంఘాలు పాల్గొనా విశేషం.

## మల్లన్న హుండీ లెక్కింపు

*ఐనవోలు,ప్రభాతవార్త*

ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ హుండీ లెక్కింపు దేవా దాయ ధర్మదాయ శాఖ వరంగల్ డివిజన్ పరిశీలకులు అనిల్ కు మార్ ఆధ్వర్యంలో శుక్రవారం ని ర్వహించారు. తేదీ.16.10.2024 నుండి 16.01.2025 వరకు 91 రోజులకు గాను రూ.31,59,335/ లు వివిధ ఆర్జీత సేవ టికెట్ల ద్వా రా రూ.1,48,67,173ల ఆదాయం రా గా మొత్తం రూ.1,80,26,508 ఆదా యం వచ్చినట్లు ఆలయ ఈవో అ ద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు.గ త సంవత్సరం రూ.1,64,85,603 లు టికెట్లు,హుండీ కలిపి ఆదాయం రాగా ఈ ఏడాది సుమారు రూ.15, 40, 895ల ఆదాయం పెరిగినట్లు ఈవో తెలిపారు.అలాగే హుండీలో వచ్చిన మిశ్రమ వెండి,బంగారం సీ ల్ చేసి తిరిగి హుండీలో వేశారు.

# వరంగల్ వార్త

## డగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### మంత్రి కొండా సురేఖ పిలుపు

*జనవరి 17, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :*

డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ గారు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి పిలుపు మేరకు డ్రగ్స్, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రజలను జాగృతం చేసేందుకు తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్రవ్యాప్త ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. వరంగల్



జిల్లాలో నిర్వహించబోయే డ్రగ్స్ వ్యతిరేక ప్రచార కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను మంత్రి సురేఖ శుక్రవారం సెక్రటేరియట్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స యూనియన్ అధ్యక్షులు పురుషోత్తం నారగోని, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ములుగు జిల్లా అధ్యక్షుడు రాజు, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేచే డ్రగ్స్ నివారణ గోడపత్రికలు ఆవిష్కరణ

*పాలకుర్తి, జనవరి 17 ప్రభాతవార్త :*

పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 22న యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో డ్రగ్స్ కు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న గోడపత్రికలను ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. నేటి యువత మత్తు పదార్థాలు, గంజాయి, మట్కా, మత్తు పదార్థాలతో పాటు అలాగే చెడు అలవాట్లకు బానిస కాకుండా ఈ డ్రగ్స్ మహమ్మారికి దూరంగా ఉండాలన్నారు. జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని సాధించే దిశ గా కార్యాచరణ రూపొందించుకోవాలని వారు కోరారు. సురేష్ నాయక్ , స్నో మల్లయ్య , మాదాసు హరీష్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు



కార్యక్రమంలో కానిస్టేబుల్స్ రమేష్ , రాజ్ కుమార్, రెవెన్యూ ఆర్ ఐ రాణి, అర్చక సిబ్బంది, ఒగ్గు పూ జారులు, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సేవా సమితి మహబూబాద్ సభ్యులు ఉన్నారు



# అన్నివర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం..

## - ఎంపీ కడియం కావ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

బీజెపి బీఆర్ఎస్‌ల మధ్య జైలు, బెయిలు బంధం కొనసాగుతుందని ఎంపీ డా. కడియం కావ్య ఆరోపించారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం రఘునాథపల్లి మండలం నిడిగొండ సత్యసాయి గార్డెన్స్‌లో శుక్రవారం నిర్వహించిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ కేంద్ర బీజేపీపాలనలో భారతదేశంలో రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉన్నాయని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తీవ్రస్థాయిగా ధ్వజమెత్తారు. బీజేపీ మతతత్వపార్టీ అని కులాలు మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ రాజకీయ పబ్బంగడుపుతోందని విమర్శించారు. నరేంద్రమోడీ, అమిత్‌షాలు రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్రలు చేస్తున్నారని, బిజెపి, బీఆర్ఎస్‌ల మధ్యజైలు, బెయిలు బంధం కొనసాగుతుందని ఎంపీ డా.కడియం కావ్య ఆరోపించారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దెబ్బతీయడానికి బీఆర్ఎస్, బీజేపీ కూటమి ప్రయత్నిస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ నిరంకుశ పాలన నుండి కాంగ్రెస్ ప్రజాస్వామ్య పాలన కొనసాగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో పేదబడుగు బలహీన వర్గాలన్నింటికీ రేవంత్ రెడ్డి సర్కార్ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలకు కట్టుబడి ఉందని, దశలవారీగా వాటి అమలు ప్రక్రియను చేపడుతోందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు వివిధ శాఖల మంత్రులను కలిసి ఒక్క ఏడాదిలోనే నియోజకవర్గ అభివృద్ధికి 750కోట్లు మంజూరు తీసుకొచ్చిన ఘనత ఎమ్మెల్యే కడియం శ్రీహరికి దక్కుతుందని తెలిపారు. స్టేషన్‌ఘనపూర్‌ను మున్సిపాలిటీగా చేసుకోవడంతోపాటు, యాంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ప్రభుత్వ ఇంటిగ్రేటెడ్‌ఆఫీసుల కాంప్లెక్స్, 100పడకల ఆసుపత్రితో పాటు, ప్రతీఎకరానికి సాగునీరు అందించే దిశగా అభివృద్ధి చేస్తున్నారని ఎంపీ డా. కడియం కావ్య పేర్కొన్నారు. స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధిలో తనవంతు సహకారంలో అందించడంలో ముందుంటానని ఎంపీ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్ జిల్లా అభివృద్ధికి 6వేల కోట్లు కేటాయించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై సోషల్ మీడియా వేదికగా ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పి కొట్టాలన్నారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపేలక్ష్యంగా ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సభ అధ్యక్షులు కోళ్ల రవి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు లావణ్య, బనుక శివరాజ్, గుడి వంశీధర్‌రెడ్డి, బొల్లంనాగేందర్, దూసరి గణపతి, బోయిని రాజు, మండల పార్టీ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జిల్లా మండల యువజన నాయకులు సమన్వయ కమిటీ సభ్యులు మహిళా కాంగ్రెస్ సభ్యులు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# జనగామ వార్త

జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం



# ప్రజా ఉద్యమాలు ఉధృతం చేస్తాం..

## -సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

బచ్చన్నపేట, జనవరి 17 ప్రభాతవార్త :

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు జనగామ మాజీ శాసన సభ్యులు గబ్బెట గోపాల్‌రెడ్డి పోరాటస్ఫూర్తితో ఉద్యమాలు ఉధృతం చేస్తామని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం గోపాల్‌నగర్ చౌరస్తాలో గబ్బెట గోపాల్‌రెడ్డి స్థూపం నిర్మాణంలో భాగంగా శంకుస్థాపన కార్యక్రమానికి సిపిఎం



గోపాల్‌నగర్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జనగామ ప్రాంతం నుండి పురుడు పోసుకుందని, ఆనాడు సాగిన సాయుధ పోరాటంలో గోపాల్‌రెడ్డి కీలకభూమిక పోషించి పదిలక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర ఎర్రజెండాకు ఉందన్నారు. వారి వారసత్వాన్నిపునికి పుచ్చుకొని జిల్లాలో ప్రజానీకం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై నిరంతరం ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తు సిపిఎం ముందుకు పోతుందన్నారు. అలాగే బచ్చన్నపేట మండలంలో వ్యవసాయ అనుబంధ పరిశ్రమల స్థాపన కోసం దేవాదుల ప్రాజెక్టు ద్వారా చెరువులను కుంటలను నింపి రైతన్నకి సాగునీరు అందించాలని మండలంలో ఉన్న అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను కాపాడి ఇండ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అనేక పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. శంకుస్థాపనకు ముందు సిపిఎం జెండాను మండల కమిటీ సభ్యులు పర్వతం నర్సింలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఎం బచ్చన్నపేట మండల ఇన్చార్జి జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండలకమిటీ సభ్యులు మిన్నలాపురం ఎల్లయ్య, రావుల రవీందర్, బైరగొని బలరాం, అన్నెబోయిన రాజు, తాడెం రాములు, రామగళ్ల అశోక్, బాలరాజు, బుచ్చమ్మ, హరిచరణ, రాజేశ్వరి, రవి మల్లయ్య, మమత, కవిత, లత కుమారి, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ లక్ష్యం

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి 17 ప్రభాతవార్త :

ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. శుక్రవారం స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధిలోగల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆరోగ్యకేంద్రంలోని ఓపీవార్డు, ఐపీవార్డు, ఏఎన్సీక్లినిక్‌ను సందర్శించి, ఆరోగ్యకేంద్రంలో రోగులకు అందిస్తున్న వైద్య సదుపాయాలు, రోగులవివరాల గురించి, వైద్యులు, నర్సులు, సిబ్బంది హాజరును అడిగి తెలుసుకున్నారు. అలాగే రోగులతో మాట్లాడి వారిఆరోగ్యం గురించి ఆరా తీశారు. తదుపరి ఆరోగ్యకేంద్రం పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతిరోజూ ఫాగింగ్ చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదే విధంగా వైద్యులు, నర్సులు, సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ లను, ఓపీ, ఐపీ రిజిస్టర్లను, మందుల నిల్వల రిజిస్టర్‌లను పరిశీలించి, రక్త నమూనాలను అధిక సంఖ్యలో సేకరించి, వాటి రిపోర్ట్‌లను సకాలంలో అందించాలని, ఓపీ సేవలను మరింతగా పెంచేందుకు కృషి చేయాలన్నారు. యాంటీబయోటిక్స్, పాముకాటు మందులు, తదితర ఔషధ నిల్వలను సరిపడా అందుబాటులో ఉంచాలని, నవజాత శిశువుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా 24 గంటలు రోగులకు వైద్యులు అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు, నర్సులకు సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఆర్డీఓ వెంకన్న, ఎంపిడిఓ విజయ శ్రీ, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఇతర సంబంధిత అధికారులు, వైద్యులు, నర్సులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైనవారందరికీ అందాలి...

## -అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

బచ్చన్నపేట, జనవరి 17 ప్రభాతవార్త :

ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకాల ఫలాలు అర్హులైన ప్రతీఒక్కరికి అందే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. శుక్రవారం బచ్చన్నపేట మండలకేంద్రంలో పర్యటించి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమపథకాల సమాచారం సేకరణ, ఆన్‌లైన్ విధానం పర్యవేక్షించారు. రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఇండ్లు వంటిపథకాల అమలుకు లబ్ధిదారుల ఎంపికపై అధికారులతో కలిసి పరిశీలించారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపడుతున్న సంక్షేమపథకాల ఫలాలు అర్హులందరికీ అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఇల్లులేని నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లపథకం క్రింద ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, రేషన్ కార్డులజారీలో నిబంధనలు పాటిస్తూ అర్హులైన అభ్యర్థుల వివరాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా ఇతర ప్రజాసంక్షేమ పథకాల అమలులో అందరూ నిబద్ధతతో పని చేయాలని తెలిపారు. అధికారులు పరిశీలన ప్రక్రియను వేగవంతం చేసి అర్హులైన వారి జాబితాను సిద్ధం చేసి గ్రామసభలో అర్హులను గుర్తించాలని, ఆయా గ్రామసభలలో స్థానిక ప్రజలు తప్పనిసరిగా పాల్గొనేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. రైతు భరోసాలో అనర్హులపేర్లు జాబితాలో ఉండకూడదన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద నిరుపేద కూలీలు, వ్యవసాయ కూలీలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలోపని చేసిన కుటుంబాలను గుర్తించాలని, అర్హులైన వారందరికీ రేషన్‌కార్డులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సొంతస్థలం కలిగిఉండి ఇల్లులేని అర్హతగల నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తించేలా చూడాలని తెలిపారు. అర్హులకు పూర్తిస్థాయిలో న్యాయంజరిగేలా కృషి చేయాలని తెలిపారు. ఈపథకాల అమలు బాధ్యత అధికారులకు అప్పగించడం జరిగిందని, అధికారులు చిత్తశుద్ధితో పనిచేసే అర్హత గల లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందేలా సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పేద విద్యార్థికి లాప్‌టాప్ అందించిన దొంతి అవియుక్తరెడ్డి

చెన్నారావుపేట, జనవరి 17, ప్రభాతవార్త

పేద విద్యార్థి ఉన్నత చదువుల్లో రాణించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుమారుడు దొంతి అవియుక్తరెడ్డి ఆ విద్యార్థికి లాప్‌టాప్‌ను అందించి ప్రోత్సహించారు. చెన్నారావుపేట మండలం బాపునగర్ గ్రామానికి



చెందిన మంతెన ప్రభుదాస్ కుమారుడు మంతెన సన్నీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తాడేపల్లిగూడెం నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో సివిల్ ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం చదువుతుండగా సన్నీ ఆర్థిక పరిస్థితి బాగా లేనందున చదువుకోవడానికి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని మండల పార్టీ అధ్యక్షుడు భుక్యా గోపాల్‌నాయక్ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి ఎమ్మెల్యే తన కుమారుడు యువ నాయకుడు దొంతి అవియుక్త్‌రెడ్డి సహకారంతో ఏసర్ కంపెనీకి చెందిన రూ.55990 విలువ గల లాప్‌టాప్‌ను పేద విద్యార్థి మంతెన సన్నీకి బహూకరించారు. మంతెన సన్నీ దొంతి అవియుక్త్ రెడ్డికి రుణపడి ఉంటానని కృతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బాదావత్ రాజేందర్, మేగ్యానాయక్, కొర్ర మోహన్, రాజు పాల్గొన్నారు.

## అభివృద్ధిపై మాట్లాడే హక్కు బీఆర్ఎస్ పార్టీకి లేదు

### -పీసీసీ సభ్యులు పెండెం రామానంద్

నర్సంపేట, జనవరి 17, ప్రభాతవార్త



అభివృద్ధిపై మాట్లాడే హక్కు బీఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. శుక్రవారం పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని అభివృద్ధి నిధులపై మాట్లాడే అర్హత ఇప్పుడు లేదని ఐదు సంవత్సరాలు ప్రజలు నిన్ను ఆదరిస్తే కోట్ల రూపాయల నిధులు తెచ్చి అభివృద్ధి చేసిన అని చెబుతున్నావు నువ్వు అభివృద్ధి ఎక్కడిది అక్కడే అస్తవ్యస్తంగానే వదిలిపెట్టి పోయావన్నారు. రోడ్డుగాని, కమిటీ హాల్‌గానీ, మోడల్ సర్కిల్‌గాని, పాకాల ఆడిటోరియం గానీ, ఇవన్నీ తెచ్చి ప్రజల ధనాన్ని నిధులను దుర్వినియోగం చేసి మధ్యలో వదిలేసి వెళ్లి చరిత్ర నీదని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వాటన్నింటిని కూడా నిక్కచ్చిగా పూర్తి పూర్తి చేయడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారని అభివృద్ధి నిధులు మేము తెచ్చామని ప్రగల్బాలు పలకవలసిన అవసరం లేదని అధికారంలో ఉంటే వారికి నిధులు మంజూరు జరుగుతుందని వారే అభివృద్ధి చేయడం జరుగుతుందని కానీ మాజీ ఎమ్మెల్యే నిధులతోనే ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అభివృద్ధి చేస్తున్నారని చోటా మోటా నాయకులు పత్రిక సమావేశాలు పెట్టి విమర్శించే అర్హత వాళ్లకు లేదని రాజకీయ పబ్బం కడుపుకోవడం కోసమే ఈ విమర్శలు చేస్తున్నారన్నారు. ప్రస్తుతం పట్టణంలో రూపాయలు 40 కోట్లతో మిషన్ భగీరథ పేరుతో ధ్వంసం చేసిన సీసీ రోడ్లను అన్ని వార్డుల్లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో పూర్తి చేస్తున్నామని అన్నారు. ఇకపైన మాట్లాడే చోటా మోటా నాయకుల పద్ధతిని మార్చుకోకపోతే ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

## వికలాంగుడికి అండగా నిలిచిన ఎమ్మెల్యే తనయుడు

నర్సంపేట, జనవరి 17, ప్రభాతవార్త

పట్టణానికి చెందిన రాజేందర్ అనే వికలాంగుడు అనే యువకుడు యూనివర్సిటీ కళాశాలలో పీజీ విద్యాభ్యాసం చేస్తూ ఆర్థిక ఇబ్బందులు కుటుంబ సమస్యలతో బాధపడుతున్న వికలాంగుడు రాజేందర్, పేద ప్రజల నాయకుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డిని హన్మకొండలోని తన నివాసంలో శుక్రవారం కలిసి



ఆర్థిక ఇబ్బందులను వివరించగా స్పందించగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హక్కున చేర్చుకొని నేనున్నాని తన కుమారుడు యంగ్ లీడర్ దొంతి అవియుక్త రెడ్డిచే 12వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.

## ఏఐకేఎంఎస్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయండి

నర్సంపేట, జనవరి 17, ప్రభాతవార్త

ఈ నెల 19వ తేదిన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రెండు సంస్థల విలీనం సందర్భంగా నిర్వహించబోతున్న రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావర్ల బాలరాజు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం న్యూడెమాక్రసీ పార్టీ కార్యాలయంలో కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం



వారు మాట్లాడుతూ వ్యవసాయక విప్లవం ఇరుసుగా కలిగిన నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం కోసం పోరాడుతూ భావ సారూప్యం కలిగినటువంటి వివిధ విప్లవ రైతాంగ సంఘాల విలీనం కోసం గత కొన్ని సంవత్సరాలుగా కృషి జరుగుతుందని, ఈ క్రమంలోనే రెండు, వేర్వేరు నిర్మాణాలు కలిగిన ఏఐకేఎంఎస్ సంస్థలు విలీనం కావడానికి ముందుకు వచ్చాయని ఆయన అన్నారు. ఈ క్రమంలోనే ఈ నెల 19వ తేదిన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ఏర్పాటు చేయడమైనదని ఆయన అన్నారు. ఈ సభ ప్రారంభంకు ముందు ఉదయం 10గంటలకు ఓసీ క్లబ్ నుండి గంగపుత్ర సంఘం భవనం వరకు ర్యాలీ ఉంటుందని, గంగపుత్ర భవనంలో కౌన్సిల్ ప్రారంభమవుతుందని సభకు అధ్యక్ష వర్గంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు వి.కోటేశ్వరరావు, మామిడాల బిక్షపతి, వ్యవహారిస్తారని ప్రధాన వక్తగా ఏఐకేఎంఎస్ జాతీయ అధ్యక్షులు వేములపల్లి వెంకటరామయ్య హాజరై ప్రసంగిస్తారని ఇంకా ఈ సభలో ఏఐకేఎంఎస్ జాతీయ నాయకులు చిట్టి పార్టీ వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, గౌని ఐలయ్య ప్రసంగిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడ అశోక్, గుగులోతు భద్రాజి, రమేష్, భీమగాని మల్లయ్య, ఎన్ సూరయ్య, ఆకుతోట రాజు, చిరంజీవి పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి పూలక్క, పీవైఎస్ జిల్లా నాయకులు రంజిత్, పిడిఎస్‌యు నాయకులు అజయ్, ఐఎఫ్టీయు నాయకులు అశోక్, వేముల వెంకన్న, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పనిసరి

నల్లబెల్లి, జనవరి 17, ప్రభాతవార్త

ప్రభుత్వ ఉద్యోగికి కర్తవ్య నిర్వాహణలో ఒక చోటునుండి మరొక చోటుకి బదిలీ తప్పనిసరి అని స్థానిక ఎస్ఐ గోవర్ధన్ పేర్కొన్నారు. నల్లబెల్లి పోలీస్‌స్టేషన్‌లో గత నాలుగు సంవత్సరాలుగా విధులు నిర్వహించిన హెడ్‌కానిస్టేబుల్ రవీందర్ బదిలీపై పరకాల పోలీస్‌స్టేషన్‌కు వెళ్లగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం సన్మాన కార్యక్రమం ఎస్ఐ అధ్యక్షతన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రభుత్వంలోని ఏ శాఖలో పనిచేసినా ఉద్యోగులకు ఒక చోటు నుండి మరొక చోటుకు బదిలీ తప్పనిసరి అని వారు పనిచేసినా కార్యాలయంలో ప్రజల ద్వారా గుర్తింపు పొందిన ఉద్యోగికి మంచి గుర్తింపు ఉంటుందని గుర్తు చేశారు. అనంతరం వివిధ సంఘాలు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.






నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,
దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి

నల్లబెల్లి, జనవరి 17, ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో ఛలో మానుకోట ఆత్మగౌరవ పాదయాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి డ్యాగల శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు తంగెళ్ల భాస్కర్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికలకు ముందు తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు నెల నెల ప్రత్యేక పెన్షన్ అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో పెద్దపీట వేస్తామని హామి ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీని వెంటనే అమలు పరిచి మాట నిలుపుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీని కోసం ఈ నెల 19న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో మానుకోట పట్టణంలో నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ పాదయాత్రను అన్ని వర్గాల ప్రజలు, ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోతే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమ తరహాలో నిరంతరం ఆందోళనలు, ఉద్యమాలు చేపడుతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా కార్యదర్శి గాదెగోని బిక్షపతిగౌడ్, ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల సాంబరావు, నియోజకవర్గ అధ్యక్షులు బొట్ల పవన్, ఉపాధ్యక్షులు గూబ రాజు, కార్యదర్శి బట్టు సాంబయ్య, మండల ఉపాధ్యక్షుడు కొత్తగట్టు ప్రభాకర్, మండల కార్యదర్శి కొయ్యడ కుమార్, కోశాధికారి ఓదెల రవి, అనగారిన వర్గాల ఐక్యవేదిక జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు, మండల సహాయ కార్యదర్శి పరికి కోర్నెల్, మేఘం, నర్సయ్య, ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలి

దుగ్గొండి, జనవరి 17, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకాల అమలు కోసం అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడానికి క్లస్టర్ అధికారులు గ్రామస్థాయి అధికారులు సర్వే చేశారు. శుక్రవారం శివాజీనగర్, గుడిమహేశ్వరం, బిక్కాజిపల్లి, రాజ్యతండా, ముద్దునూరు, బొబ్బిరోనిపల్లి, గిర్నిబావి గ్రామాల్లో రైతు భరోసా అర్హులైన వారికి రేషన్ కార్డులు ఆత్మీయ భరోసా అర్హులైన వారిని గుర్తించడానికి సర్వే నిర్వహించామని ఎంపిడివో భాస్కర్ లెక్కల అరుంధతి, ఎంఆర్వో రవిచంద్రారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ ఉమారాణి, పిఆర్ఏఈ రఘువంశీ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మంగ్యానాయక్, ఎంపివో మోడెం శ్రీధర్‌గౌడ్, రంజిత్‌కుమార్, రాజేందర్, రజిని, శరత్, శ్రీనివాస్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



# డిజిటల్ అరెస్ట్ ఉండదు

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ఇటీవల వివిధ ప్రభుత్వ ఏజెన్సీల పేరుతో డిజిటల్ అరెస్ట్ పేరుతో సైబర్ నేరగాళ్లు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, డిజిటల్ అరెస్ట్ అనేది ఉండదని, ప్రజలు ఎవరూ డిజిటల్ అరెస్ట్ ను నమ్మవద్దని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సైబర్ నేరగాళ్లు లాటరీలు, రివార్డులు, జాబ్స్, కమీషన్లు, డిస్కౌంట్లు,వివిధ రకాల పేరుతో సులభంగా డబ్బు సంపాదించుకోవచ్చని ఆశచూపి మోసం చేస్తున్నారని, మొబైల్‌కు వచ్చిన ఓటీపీ ఎవరికి చెప్పొద్దనీ, అనవసర సమయాల్లో ఇంటర్నెట్ ఆఫ్ చేయడం మంచిదనీ, గుర్తు తెలియని వ్యక్తులు పంపిన లింకులను ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయకూడదనీ, అధికారిక వెబ్‌సైట్లను మాత్రమే ఉపయోగించుకోవాలని ఎస్పీ సూచించారు. అలాగే సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత విషయాలు అప్‌లోడ్ చేయవద్దనీ అన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా ఉండాలంటే అప్రమత్తతే ఆయుధమని ఎస్పీ పేర్కొన్నారు. మొబైల్ ఫోన్లు, వ్యక్తిగత ఈమెయిల్, వాట్సాప్ లలో వచ్చే అనుమానాస్పద లింకులు సందేశాలతో స్పందించవద్దని, ఎక్కువ డబ్బు ఆశ చూపే వారిపట్ల అలర్ట్ గా ఉండాలని ఎస్పి కిరణ్ ఖరే పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ దర్యాప్తు సంస్థల పేరుతో ఎవరైనా వీడియో కాల్ లలో భయపడితే భయపడద్దని, నేరుగా పోలీసులను సంప్రదించాలని ఎస్పీ సూచించారు. ఎలాంటి నేరంలోనైనా డిజిటల్ అరెస్టులు ఉండవని, అలా ఎవరైనా బెదిరించారంటే, మోసం చేస్తున్నట్టే అని, అయితే ఏ పరిస్థితుల్లోనూ నగదును ఇతరుల ఖాతాల్లోకి బదిలీ చేయొద్దన్నారు. సైబర్ నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి జిల్లా పోలీసులు గ్రామాల్లో, పాఠశాలు, కళాశాల్లో అవగాహన కల్పిస్తున్నారనీ, సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వారు వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి వివరాలు తెలియజేస్తే 24 గంటల్లో డబ్బు తిరిగి వచ్చే అవకాశం ఉందని, సైబర్ నేరానికి గురైతే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని ఎస్పి సూచించారు.

## అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

### డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో మాటూరి సతీష్

రేగొండ,జనవరి 17 ప్రభాత వార్త :



అర్హులైన ఇల్లు లేని నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలని డివైఎఫ్ఐ జిల్లా నాయకులు మాటూరి సతీష్ అన్నారు. మండలంలోని కోడవటంచ గ్రామంలో డివైఎఫ్ఐ మండల కన్వీనర్ బోగిరి నితిన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేకు శుక్రవారం ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందజేయాలని, చాలామంది నిరుపేదలకు ఇండ్లు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూములు ఇస్తామని మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ విధమైన మోసపూరిత విధానాలకు దూరంగా ఉండాలని సూచించారు.ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వే క్షేత్రస్థాయిలో పారదర్శకంగా ఉండే విధంగా నాయకులు చూడాలన్నారు.నూతన రేషన్ కార్డుల విషయంలోనూ దళారులకు చోటివ్వరాదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు నిరుపేదలకు చేరే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని లేని పక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పేదల తరుపున పోరాడుతామని హెచ్చరించారు. డివైఎఫ్ఐ మండల నాయకులు పెండెల రాజు, రాజకుమార్, అఖిల్, పాణి, శివ, రమేష్ లు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలు బల్లోనే ఉండాలి

### సిఆర్‌పి తిరుపతి

చిట్యాల, జనవరి 17 ప్రభాతవార్త ;



బడి ఈడు పిల్లలు బడికి తప్పనిసరిగా వెళ్లాలని సి ఆర్ పి బో నగిరి తిరుపతి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న బడి ఈడు పిల్లలు బయట పిల్లలను సర్వే చేయాలని ఇచ్చిన ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం సి ఆర్ పి తిరుపతి నైన్ పాక కాంప్లెక్స్ పరిధిలో ని బావు సింగ్ పల్లి గ్రామంలో సర్వే చేపట్టి పిల్లలను గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుందని, విద్యార్థుల భవిష్యత్తు పాఠశాలలోనే తీర్చిదిద్ద పడుతుందని పేర్కొన్నారు. చదువుకు పేదరికం అడ్డు కాదని తెలిపారు. ప్రతి విద్యార్థి పాఠశాలల్లో నమోదు చేసుకుని చదువులను కొనసాగించాలని కోరారు. ఆయన వెంట గ్రామంలోని పలువురు విద్యావేత్తలు, గ్రామస్తులు ఉన్నారు.

## ఎస్ఐ సాంబమూర్తిని కలసిన సీపీఐ నాయకులు

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



భూపాలపల్లి పట్టణ నూతన ఎస్ఐగా విధుల్లో చేరిన సాంబమూర్తిని శుక్రవారం సీపీఐ నాయకులు మర్యాద పూర్వకంగా కలసి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్, నాయకులు క్యాతరాజు సతీష్, నేరేళ్ల జోసఫ్, వేముల శ్రీకాంత్, గద్దం సింహాద్రీ, కునూరు భగత్, ఐలి శరత్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న నాలుగు పథకాల సర్వే

గణపురం జనవరి 17 ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే మండలంలో కొనసాగుతుంది. శుక్రవారం చెల్పూర్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్, రెవెన్యూ సిబ్బంది అశోక్ లు సర్వేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాలుగు పథకాలపై సమాచారాన్ని సేకరిస్తున్నారు. ఈనెల 20 వరకు కొనసాగనున్న సర్వే ప్రక్రియలో అన్ని శాఖల అధికారులు పాల్గొంటున్నారు. అదేవిధంగా 21 నుండి 24 వరకు గ్రామ సభలు జరగనున్నాయి.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి మాజీ ఎంపీటీసీ

చిట్యాల, జనవరి 17 ప్రభాతవార్త :



మండలంలోని గిద్దె ముత్తారం గ్రామానికి చెందిన మృతుడు పోలవేన సారయ్య కుటుంబ సభ్యులను మాజీ ఎంపీటీసీ పప్పుల విజయలక్ష్మి సంజీవయ్య పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మాజీ ఉపసర్పంచ్ పోలవేణ సమ్మయ్య, పెద్దలు ఆకుల చేరాలు, రవి, సిద్దు, సురేష్, సమ్మయ్య, రాజేశం, కత్తి రమేష్, రాజయ్య, ఒదేలు, సదయ్య, సమ్మయ్య, తదితరులు ఉన్నారు.

# జయశంకర్ వార్త

## డిప్యూటి జనరల్ సెక్రటరీగా సమ్మిరెడ్డి

కోల్‌బెల్ట్, జనవరి17, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాకు చెందిన కార్మిక నాయకుడు రత్నం సమ్మిరెడ్డిని ఐఎన్‌టియుసి కేంద్ర కమిటీ డిప్యూటి జనరల్ సెక్రటరీగా నియమిస్తూ సెక్రటరీ జనరల్ బి జనక్‌ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఐఎన్‌టియుసి భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్‌గా పనిచేసిన రత్నం సమ్మిరెడ్డిని కేంద్ర కమిటీలో స్థానం కల్పించటం పట్ల పలువురు నాయకులు హర్షం ప్రకటించారు. ఈ సందర్భంగా బి జనక్‌ప్రసాద్‌ను శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి వైస్ ప్రసిడెంట్ బేతెల్లి మధుకర్‌రెడ్డి, కేంద్ర కమిటీ నాయకులు పసునూటి రాజేందర్, రఘుపతిరెడ్డి, వేణుగోపాల్‌యాదవ్, బ్రాంచీ కార్యదర్శి రమేష్, ఏబూసి ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

## గని మేనేజర్‌కు వినతి పత్రం

కోల్‌బెల్ట్, జనవరి17, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 03లో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కేంద్ర కమిటీ జాయింట్ సెక్రటరీ రత్నం అవినాష్ గని మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గని ఆవరణలో కార్మికుల కోసం రెస్ట్ హాల్ నిర్మించాలని, త్రాగునీరును అందుబాటులో ఉంచాలని కోరారు. మ్యాన్‌వే ఆఫీసును సపరేట్‌గా కేటికే ఓసీపీ 3కి మార్చాలని, ట్రేడ్స్‌మెన్, జనరల్ మజ్దూర్‌లకు 50శాతం ప్లేడేలను కల్పించాలని, గనిలో ప్రవేట్ వారితో నడుపుతున్న పంపులను కంపనీతో కొనసాగించాలని కోరారు.

## స్వామి వారిని దర్శించుకున్న ఎంఎల్ఏ దంపతులు

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరి శ్రీ లక్ష్మినర్సింహస్వామి ఆలయంను శుక్రవారం భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు దంపతులు దర్శించుకున్నారు. ఉదయం 10 గంటల సమయంలో వీఐపీ బ్రేక్ దర్శనంలో స్వామి వారిని ఉత్తర ద్వారం గుండా దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు దర్శనం అనంతరం వేదాశీర్వచనం చేసి తీర్థప్రసాదాలను అందజేశారు.



# మన సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందజేద్దాం

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

*మహబూబాబాద్,జనవరి17,ప్రభాతవార్త:* మన సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందజేద్దామని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక యశోదగార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ అంతరించిపోతున్న సంస్కృతి సాంప్రదాయాలను పదిలంగా ఉంచేలా శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి ఈ నెల 30న ముడుపుగల్‌లోని ఆలయ



ప్రారంబోత్స వానికి వస్తున్నారని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. గతంలో ఉన్న ప్రాచీన కళలను గోడలపై చూడాల్సిన పరిస్థితి వచ్చిందని మన సాంప్రదాయాలు భావితరాల వారు పాటించేలా చాటి చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, మదన్ లాల్‌లోయ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

# బయ్యారం మండలానికి సాగునీరు అందించాలి

*బయ్యారం,జనవరి17,ప్రభాతవార్త:*



బయ్యారం మండల ప్రజలందరు వ్యవసాయం వీద ఆధారపడి జీవనం సాగిస్తున్నారని మండలంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని బయ్యారం సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి కోరారు. శుక్రవారం ఇల్లందులో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో జరిగిన నియోజకవర్గస్థాయి నీటిపారుదల శాఖ సమీక్ష సమావేశంలో నీటిపారుదల శాఖ రాష్ట్ర చైర్మన్ మువ్వ విజయ్‌బాబుకు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బయ్యారం ప్రాంతానికి ప్రధాన నీటివనరు అయిన పెద్దచెరువు ద్వారా మండలంలోని 15వేల ఎకరాలు సాగు అవుతుందని అన్నారు. కొత్తగూడ, గంగారం మండలాల ఆవాస గ్రామం పుట్టభూపతి ప్రాంతంలో ప్రవహిస్తున్న పెద్ద వాగు పాకాల చెరువు నీటిని సుమారు 15కిలోమీటర్లు అతి తక్కువ దూరం తక్కువ ఖర్చుతో బయ్యారం చెరువుకు ప్రధాన వనరు అయిన పందిపంపుల వాగు ద్వారా నీటిని తరలిస్తే బయ్యారం, గార్ల, డోర్నకల్ మండలాలకు సాగునీరు అందుతుందన్నారు. అలాగే జిల్లాలోని నెలవంచ గ్రామంలో 1972లో నిర్మించిన చెక్‌డ్యాంను సవరించి నిర్మిస్తే దాని ద్వారా కంబాలపల్లి చెరువుకు అక్కడి నుండి బయ్యారంలోని బిఎన్ గుప్తా ప్రాజెక్టుకు నీటిని మలిస్తే రెండు ప్రాంతాల్లో సాగు, త్రాగునీరు పుష్కలంగా లభిస్తుందని, దీని ద్వారా ఉప్పలపాడు చెరువుకు నీరు లభించడంతోపాటు మహబూబాబాద్‌కు త్రాగునీటికి ఉపయోగపడుతుందన్నారు. బయ్యారం మండలంలో రామలింగప్పా, కుమ్మరికుంట చెరువుకు నీరు వచ్చే విధంగా కాలువ నిర్మాణం జరిగిందని కాని కాలువలు సరిగ్గా లేక రామలింగప్ప చెరువుకు నీరు అందక గొల్లగూడెం, నాగారంతండా, నర్సతండా, మాన్యతండా రైతులు ప్రతి యెడాది నష్టపోతున్నారన్నారు. స్పందించిన నీటిపారుల రాష్ట్ర చైర్మన్ మువ్వ విజయ్ బాబు, ఎమ్మెల్యే కోరం కనకయ్యలు ఉన్నతాధికారులతో పరిశీలిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్, తమ్మిశెట్టి వెంకటపతి, రాసమల్ల నాగేశ్వరరావు, మందాటి శ్రీను, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

*మహబూబాబాద్ అగ్రికల్చర్,జనవరి17,ప్రభాతవార్త:*



పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రతి ఒక్కరు అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి పరిధిలోని ఈదులపూసపల్లి 1వ వార్డులో సీడిఎఫ్ నిదులు 5లక్షల వ్యయంతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజల నిర్ణయాలకే అధిక ప్రాధాన్యం ఉంటుందన్నారు. సీసీరోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, నిర్ణిత కాలంలోనే పనులు పూర్తి అయ్యేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు, జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# 100రోజుల ఉచిత శిక్షణ

*మహబూబాబాద్ టౌన్,జనవరి17,ప్రభాతవార్త:* ఆర్ఆర్‌బి, ఎస్ఎస్‌సి, బ్యాంకింగ్ రంగాల పరీక్షలకై 100రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ ఎంపివి ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా ఈ నెల 20నుండి ఫిబ్రవరి 9వరకు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇంటర్మీడియెట్, డిగ్రీ పరీక్షల్లో పొందిన మార్కుల ఆధారంగా, రిజర్వేషన్ ప్రకారం అభ్యర్థుల ఎంపిక ఉంటుందని తెలిపారు. అభ్యర్థుల సర్టిఫికేట్ వెరిఫికేషన్ ఫిబ్రవరి 12 నుండి 14వరకు ఉంటుందని, ఫిబ్రవరి 15న ఉచిత శిక్షణ ప్రారంభం అవుతుందని తెలిపారు. పూర్తి వివరాలకు 0870-2571192, 040-24071178నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# జిల్లా సదస్సును జయప్రదం చేయాలి

*మహబూబాబాద్ టౌన్,జనవరి17,ప్రభాతవార్త:*



జనవరి 19న కార్మిక,కర్షక ఐక్యతా దినోత్సం సందర్భంగా జిల్లా కేంద్రంలో జరిగే సదస్సును జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గునిగంటి రాజన్న, సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర మహేష్‌లు కోరారు. శుక్రవారం సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత 44సంవత్సరాల క్రితం కార్మికులు, కర్షకులు, శ్రామికులు తమ హక్కుల సాధన కోసం జనవరి 19న నిర్వహించిన ప్రదర్శనపై పోలీసులు విచక్షణా రహితంగా జరిపిన కాల్పుల్లో 10మంది నేతలు ప్రాణాలు కోల్పోయారని ఆనాటి పోరాట దినాన్ని ప్రతి సంవత్సరం కార్మిక, కర్షక ఐక్యతా దినోత్సవంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఆయా సంఘాల న నాయకులు నాగన్న, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్యపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

*మహబూబాబాద్ రూరల్,జనవరి17,ప్రభాతవార్త:* వైద్య విద్యపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో కష్టపడి చదివితే మెడికల్ కాలేజ్‌లో సీటు లభిస్తుందని, ఎంతోమంది ప్రాణాలను కాపాడాలని వారు వైద్య వృత్తిని ఎంపిక చేసుకొని చదువుతున్నారని అలాంటి వారికి ఇబ్బందులు కలుగకుండా అన్ని విధులుగా సౌకర్యాలు కల్పించాలన్నారు. వీలైనంత త్వరగా మెడికల్ కళాశాల భవన నిర్మాణాలు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకరావాలని అన్నారు. కళాశాల భవన నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలో పాటించాలని లేనియెడల చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కళాశాల ప్రిన్సిపల్, ఆర్అండ్‌బి అధికారులు, కళాశాల యాజమాన్యం, కాంట్రాక్టర్‌లు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగులు, శాస్త్రవేత్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలి

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

*మహబూబాబాద్ రూరల్,జనవరి17,ప్రభాతవార్త:*



ఆర్టికల్చర్ అధికారులు, శాస్త్రవేత్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని మల్యాల ఆర్టికల్చర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులంటే ప్రజా సేవలకులని అన్నారు. కెవికెలో పరిశోధనలు చేసి కొత్త వంగడాలను రైతులకు ఇవ్వాలన్నారు. రైతులు ఆర్టికల్చర్‌ను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు అధికారులు సరిగా స్పందించకపోతే నేరుగా నా దృష్టికి తీసుకరావాలన్నారు. పంటపొలాల్లో అధికమొత్తంలో పురుగుమందులు చల్లడం వలన భూసారం తగ్గి పంట దిగబడులు కూడా తక్కువగా వస్తాయన్నారు. పరిశోధకులు చూపించిన విధంగా రైతులు పాటించి పంటల దిగుబడిని పెంచుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో పరిశోధన అధికారులు, జిల్లా నాయకులు, గ్రామనాయకులు పాల్గొన్నారు.

# సూరి స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు కొనసాగించాలి

*కురవి,జనవరి17,ప్రభాతవార్త:*



తాను నమ్మిన సిద్ధాంతంతో చివరి వరకు ప్రజా ఉద్యమాలు కొనసాగించిన సురేందర్ కుమార్(సూరి)స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు కొనసాగించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సూరి రెండవ వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాయంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సురేందర్‌కుమార్ చిన్ననాటి నుండి కమ్యూనిస్ట్ రాజకీయాలకు ఆకర్షితులై మూడు దశాబ్ధాలుగా అనేక ప్రజా పోరాటాలకు నాయకత్వం వహించి పార్టీ విస్తరణకు ఎనలేని కృషిచేశారని కొనియాడారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా తుదిశ్వాస వరకు పార్టీలోనే కొనసాగిన అంకితభావం కలిగిన నాయకుడు అని కొనియాడారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి కరణం రాజన్న, పొగుల శ్రీనివాస్‌గౌడ్, బుర్ర సమ్మయ్య, తురక రమేష్, రామ్మూర్తి, వెంకన్న, సారయ్య, ఉప్పలయ్య, నాగరాజు, నాగేశ్వరరావు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నారాయణ రాజేందర్‌కుమార్, వేణు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అయోడిన్ డిఫైసెన్సీ అంశంపై అవగాహన సదస్సు

*ఇనుగుర్తి,జనవరి17,ప్రభాతవార్త:* ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో ఐటిసి వారి సహకారంతో మండలంలోని చిన్ననాగారంలో శుక్రవారం అయోడిన్ డిఫైసెన్సీ అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అయోడిన్ లోపం వలన కలిగే అనర్ధాలపై అవగాహన కల్పిస్తూ ఆరోగ్య సంరక్షణ అంశాలపై జాగ్రత్తలను తెలియజేశారు. న్యూట్రిషన్ ఐజిడి జిల్లా కోఆర్డినేటర్ ప్రభాకర్, ఒఆర్‌డబ్ల్యూ జలగం కవిత, కొత్తపల్లి క్రాంతికుమార్‌లు అయోడిన్ లోపం వల్ల కలిగే నష్టాలపై పిల్లలకు అవగాహన కల్పించారు.

# నిజాన్ని నిర్భయంగా రాసేదే వార్త పత్రిక : ఎమ్మెల్యే

తొర్రూరు,జనవరి 17,ప్రభాతవార్త

నిజాన్ని నిర్భయంగా రాసేదే వార్త దినపత్రిక అని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.శుక్రవారం వార్త దినపత్రిక 2025 వ సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ సమాజ సేవలో మీడియా కృషి ఎనలేదని,ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమాజంలో జరిగే కార్యక్రమాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ ప్రజలను చైతన్యవంతులను చేయడంలో వార్తా జాతీయ దినపత్రిక కృషి చేస్తుందని తెలిపారు.నిజాన్ని



నిర్భయంగా రాయడంలో వార్త పత్రిక ముందుంటుందని కొనియాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజల్ని మరింత చైతన్యవంతులను చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య వైస్ చైర్మన్ జినుగు సురేందర్ రెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్ పట్టణ పార్టీ అధ్యక్షులు సోమరాజ శేఖర్, కౌన్సిలర్గజానంద్ ప్రవీణ్ రాజ్, విజయ్ పాల్‌రెడ్డి,మేకల కుమార్ మీడియా ప్రతినిధులు తాటికొండ సదాశివరావు, ఇమ్మడి రాంబాబు, రాము, శంకర్,మహమ్మద్ అమీర్,మహేష్ రమాకాంత్ కార్తీక్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

## హెల్మెట్‌తో ప్రయాణం సురక్షితం : ఎమ్మెల్యే

తొర్రూరు,జనవరి 17,ప్రభాతవార్త



ప్రతి ఒక్కరూ హెల్మెట్ తో ప్రయాణం చేయడం సురక్షితమని విధిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.శుక్రవారం మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవ కార్యక్రమాన్ని స్థానిక చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై దాతల సహకారంతో 100 హెల్మెట్లను ఇటీవల ప్రమాదాలకు గురైన ద్విచక్ర వాహనదారులకు పంపిణీ చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నియమాలను పాటించి ప్రమాదాలను అరికట్టాలని సూచించారు.లైసెన్స్ లను జారీ చేసే క్రమంలో సరైన పత్రాలను వయసును తదితర అంశాలను తీసుకొని లైసెన్సులు జారీ చేయాలని ఆర్టీవో అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.ఎలాంటి ప్రభావాలకు ప్రలోభాలకు లొంగకుండా అధికారులు లైసెన్సులను పారదర్శకంగా జారీ చేయాలని అధికారులకు తెలిపారు.మైనర్ పిల్లలకి వాహనాలను ఇవ్వకూడదని తల్లిదండ్రులకు సూచించారు.ఇలాంటి కార్యక్రమాలు మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ వారు చేయడం చాలా అభినందనీయమని ఈ సందర్భంగా సిరికొండ విక్రమ్ కుమార్‌ను అభినందించారు.ఇలాంటి కార్యక్రమాలకు తమ వంతు సహకారాలు అందిస్తామని సందర్భంగా తెలిపారు.ఈ సందర్భంగా డిటిఓ జైపాల్ రెడ్డి ఎమ్మెల్యేతో కలిసి రోడ్డు భద్రత నియమావళి కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ మండల పట్టణ పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్,సోమ రాజశేఖర్,నాయకులు విజయపాల్‌రెడ్డి,కౌన్సిలర్ గజానంద్,హెల్మెట్ దాతలు మంగళపెల్లి రామచంద్రయ్య,దేవరకొండ శ్రీనివాస్,మేకల కుమార్,వన్నాల సాగర్,నాలం రాజు,చింతల రాజు,మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఫౌండర్ సిరికొండ విక్రమ్‌కుమార్,మండల అధ్యక్షుడు కాసోజు సాయినాథ్,సంస్థ సీనియర్ ప్రతినిధులు పయ్యావుల ప్రవీణ్,కొత్త వెంకటరెడ్డి,అబ్బనపురి పూర్ణాచారి,మియాపురం రమాకాంత్,ప్రతినిధులు రాజేష్,చరణ్,సంతోష్,రాజు,శివ,కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా నిర్మూలనకు కృషి

తొర్రూరు,జనవరి 17,ప్రభాతవార్త



నాటు సారా నిర్మూలనకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు,ఉమ్మడి వరంగల్ జిల్లాను గుడుంబా రహితంగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ జి.అంజన్‌రావు తెలిపారు.శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్,తొర్రూరు ఇంచార్జ్ రాజేశుని ప్రవీణ్‌తో కలిసి డిప్యూటీ కమిషనర్ మాట్లాడారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 15 నుంచి ఫిబ్రవరి వరకు గుడుంబా నియంత్రణకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు.ఎక్సైజ్,టాస్క్‌ఫోర్స్,ఎన్‌ఫోర్స్మెంట్ విభాగాలను సమన్వయం చేసుకొని ఫిబ్రవరి వరకు ప్రత్యేక బృందాలతో డ్రైవ్ కొనసాగనుందని వెల్లడించారు.సిబ్బంది అంకితభావంతో,నిబద్ధతతో విధులు నిర్వహించి సారా నియంత్రణలో మంచి ఫలితాలు తీసుకురావాలని ఆదేశించారు.సారా తయారీకి వినియోగించే బెల్లం,ఇతర ముడిపదార్థాల క్రయ,విక్రయాలు,రవాణా జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు.సారా తయారీ కేంద్రాలు ఎక్కడున్నాయో క్షేత్ర స్థాయిలో ప్రత్యేక సమాచారాన్ని సేకరించి దాడులు చేస్తామన్నారు.ఎఫ్ఐఆర్ నుంచి చార్జ్‌షీట్ దాఖలు వరకు సీజర్ రిపోర్ట్స్,అరెస్ట్,కేసు ప్రాపర్టీ వంటి అంశాలు చట్ట ప్రకారం జరగుతాయన్నారు.గుడుంబా ప్రభావిత ప్రాంతాల్లో దాడులు నిర్వహించడంతో పాటు దానివల్ల కలిగే నష్టాలను వివరిస్తూ గ్రామీణ ప్రజలను చైతన్యవంతం చేస్తామన్నారు.గుడుంబా తయారు చేసి అమ్మేవారు,గతంలో కేసుల్లో ఉన్నవారు,అనుమానం ఉన్న వారిని కూడా బైండోవర్ చేస్తామన్నారు.గత సంవత్సరం 495 మందిపైకేసు నమోదు చేశామని,33 టన్నుల నల్ల బెల్లం పట్టుకున్నామని,107 వాహనాలను సీజ్ చేశామని,283 మందిని బైండోవర్ చేయడం జరిగిందన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో గుండా ఆనవాళ్ల లేకుండా చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని,నిర్మూలనకు ప్రజలంతా సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో ఎక్సైజ్ ఎస్ఐలు ఎం.రవళి రెడ్డి,ఎన్.శంకర్,తిరుపతి,బి.మధు,సిబ్బంది పాల్గొన్నారు.

## టిఎన్‌జిఓ జిల్లా అధ్యక్షులుగా అనంద్‌బాబు

తొర్రూరు,జనవరి 17, ప్రభాతవార్త

సహకార శాఖలో తొర్రూరు సర్కిల్ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న తెనాలి అనంద్‌బాబు మహబూబ్ జిల్లా టిఎన్‌జిఓస్ ఎన్నికల్లో ఆ సంఘం జిల్లా అధ్యక్షులుగా శుక్రవారం ఎన్నికైనట్లు ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లా ఉపాధ్యక్షులుగా ఎం భరత్‌కుమార్, ఎం అజయ్ ,ప్రవీణ్‌కుమార్ కార్యదర్శిగా నియామకమైనట్లు తెలిపారు.



## గోగుల మల్లయ్యను నాయకుల పరామర్శ

నెల్లికుదురు,జనవరి 17, ప్రభాతవార్త



మాజీ ఎంపిపి గోగుల మల్లయ్య ఇటీవల అనారోగ్యానకు గురై హైదరాబాద్‌లోని హస్పిటల్‌లో చికిత్స పొంది, ఇటీవల స్వగ్రామం మండలంలోని వావిలాల గ్రామానికి వచ్చిన సందర్భంగా శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ఆరోగ్య వివరాలు తెలుసుకుని, పరామర్శించి, త్వరగా కోలుకోవాలని మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్,రాష్ట్ర కిసాన్‌సెల్ నాయకులు పెరుమాండ్ల గుట్టయ్య,పిఏసిఎస్ డైరెక్టర్ రావుల సతీష్,ఏఎంసీ డైరెక్టర్ భాస్కర్‌నాయక్ నాయకులు కొప్పు శ్రీను,గోగుల అశోక్,అనంద్‌నాయక్ తదితరులున్నారు.

## పురుగుమందుల షాపులపై ఆకస్మిక తనిఖీలు

### -జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల

బయ్యారం,జనవరి17,ప్రభాతవార్త:



బయ్యారం మండలంలోని ఫర్టిలైజర్స్, ఫెస్టిసీడ్స్ షాపులను మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారిణి విజయ నిర్మల ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. సాయిబాబా ట్రేడర్స్ కొత్తపేట, సొసైటి ఫర్టిలైజర్స్, గంధంపల్లి, పిఏసిఎస్ బయ్యారం, మన గ్రోమోర్ బయ్యారం షాపుల్లో స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించారు. తనిఖీల్లో భాగంగా బిల్‌బుక్స్, ప్రిన్సిపల్ సర్టిఫికెట్స్, స్టాక్ రిజిస్టర్, లైసెన్స్, ఈపాస్ మిషన్ సరిగా పనిచేస్తుందా లేదా అని తనిఖీలు చేశారు. నకిలీ పురుగుమందులు విక్రయిస్తే షాప్ యజమానులపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి విక్రయాలు జరుపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఎ శ్రీనివాసరావు, ఏవో రాంజి, టెక్నికల్ ఏవో రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల మండల కమిటీ ఎన్నిక

నెల్లికుదురు,జనవరి 17, ప్రభాతవార్త



తెలంగాణ ఉద్యమకారుల మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికచేసినట్లు ఉద్యమకారుల మహబూబ్ జిల్లా అధ్యక్షులు ముద్దసాని వెంకటేశ్వర్లు తెలిపారు.శుక్రవారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో సమావేశమై ఏర్పాటు చేసిన కమిటీని తెలిపారు.వీరిలో మండల కమిటీ అధ్యక్షులుగా కుమ్మరికుంట్ల మౌనరేందర్,ప్రధాన కార్యదర్శిగా విజయ్ యాదవ్,ముఖ్య సలహాదారులుగా మద్ది వెంకన్న,జిలుకర యాలాద్రిలను ఎన్నికచేసినట్లు తెలిపారు.ఈ నెల 19న ఉదయం 10గంటలకు మానుకోటలో జరిగే సభకు మండలం నుండి అధిక సంఖ్యలో తెలంగాణ ఉద్యమకారులు హజరై విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అన్నవరపు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మృత్యుమార్గంగా ప్రధాన రహదారి

ఇనుగుర్తి,జనవరి 17, ప్రభాతవార్త

నెల్లికుదురు..కేసముద్రం ప్రధాన రహదారి ఇరుగుర్తి మండలం చిన్ననాగారం శివారు మర్రికుంటతండా వద్ద పాడైపోయి గుంతలు ఎర్పడి మృత్యు మార్గంగా ఉండటంతో వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.సంక్రాంతి పండుగకు సుధూర ప్రాంతాల నుండి వస్తున్న ప్రయాణికులు రోడ్డును గమనించక గుంతల్లో చిక్కుకుని వాహనాలపై నుండి పడి గాయాల బారినపడ్తున్నామని పలువురు వాహనదారులు అందోళన వ్యక్తం చేస్తున్నారు.అర్అండ్‌బి అధికారులు స్పందించి రహదారి మరమత్తులు చేపట్టాలని కోరుతున్నారు.



# గంగారం మండల ప్రజలకు పోలీస్ వారి ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు

*గంగారం జనవరి 17ప్రభాతవార్త*

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు గూడూరు సిఐ బాబురావు గారి ఆధ్వర్యంలో ఏజెన్సీ ప్రాంత ప్రజలకు నిష్ణాతులైన వైద్యులచే ఉచితంగా అన్ని రకాల వైద్య పరీక్షలు, చికిత్స మరియు మందుల పంపిణీ చేయాలనే ఉద్దేశంతో గంగారం పోలీస్ వారు జనవరి 19 ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు గంగారం మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాల నందు ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుంది. నిరుపేద ప్రజలు ఆర్థిక స్తోమత లేక పట్టణాలకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోలేని పరిస్థితుల్లో జబ్బుపడి ప్రాణాపాయస్థితికి చేరుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితి రాకూడదన్న ఉద్దేశంతో సామాజిక దృక్కోణంలో ఆలోచన చేసిన మన జిల్లా ఎస్పీ హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ హెల్త్ క్యాంప్ లో అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన అనుభవజ్ఞులైన డాక్టర్ల తో వైద్య పరీక్షలు , డాక్టర్లు చేసిన వైద్య పరీక్షల్లో ఎవరికైనా మెరుగైన చికిత్స అవసరమని



భావిస్తే వారికి ఓ.పి స్లిప్ తో సదరు హాస్పిటల్ లో ఉచిత వైద్యం అందించబడుతుంది. గంగారం మండల ప్రజలు ఈ యొక్క మెగా ఉచిత వైద్య శిబిరం యొక్క సేవలను వినియోగించుకోవలని గంగారం ఏస్ ఐ రవికుమార్ మండల ప్రజలను కోరనైనది.ఈ సందర్భంగా ఏస్ ఐ రవికుమార్ మాట్లాడుతూ,మెగా హెల్త్ క్యాంపు కు వచ్చే ప్రజలకు గ్రామాల నుండి వైద్య శిబిరానికి చేరుకోవడానికి వాహనాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది,దీని తో పాటు భోజన సౌకర్యం ఏర్పాటు చేయడం జరుగుతుంది ప్రజలు గమనించి మా చే నిర్వహించే మెగా హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోగలరాని ప్రజలను కోరారు

## రైతాంగ ఉద్యమాల బలోపేతంకై ఏఐకేఎంఎస్ ల విలీన సభను జయప్రదం చేయండి.

*కొత్తగూడ జనవరి 17 ప్రభాత వార్త*

అఖిలభారత రైతు కూలి సంఘం, ఏఐకేఎంఎస్ లు రెండు సంస్థలు ఈనెల 19 న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో విలీనం అవుతున్నాయని అ ఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు బూర్కా వెంకటన్న ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తగూడలం లోని బూరుగుంపు. ముష్మి గ్రామాలలో ముఖ్య కార్యకర్తల తో మాట్లాడి దిలీన సభను జయప్రదం చేయాలని అన్నారు.ఈ సందర్భంగా అఖిలభారత రైతుకూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ బూర్క వెంకటన్న, ఇడంపాక శ్రీశైలం సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ ఎస్ డి ఎల్ సి కార్యదర్శి లు మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగం పూర్తిగా పెట్టుబడుదారి వ్యవస్థగా మారిపోయిందని, వాస్తవంగా గతంతో పోల్చుకుంటే అనేక పరిమాణాత్మక మార్పులకే పరిమితం అయ్యాయని నేటికీ భూస్వామ్య,సామాజిక, ఆర్థిక, రాజకీయ,సాంస్కృతిక సంబంధాలు బలియాంగా కొనసాగుతున్నాయని అర్ధ వలసల అర్ధ భూస్వామ్యం సామ్రాజ్యవాదులకు దళారులుగా రాజ్యమేలుతున్నార అన్నారు.నూతన ప్రజాస్వామ్య వ్యవస్థ ఆకాంక్షింతో అందరం ఒకటవుదామని కోరుతూ ఈ నెల 19వ తారీఖున మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరుగు అఖిలభారత రైతుకూలీ సంఘాల విలీన సభను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో యాదగిరి యుగంధర్, గజ్జి సోమన్న, వజ్జ సమ్మక్క,ఈసం సారయ్య, ఈసం జగ్గారావు, జోగ వెంకటయ్య, పిట్టల దేవేందర్, గట్టి సురేందర్, పసునూరి రాజమల్లు, రామస్వామి, రాజా, మోహన్, రాములు, ఐలబోయిన నరేష్, జామ్లు, లక్ష్మయ్య, బంగారు లక్ష్మణ్, పూనెం మోహన్ రావు ఉపసర్పంచ్, గట్టి సమ్మక్క, రామ, లక్ష్మి, సంధ్య, మల్లమ్మ, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.



## ప్రసవాల కోసం సిహెచ్‌సికి తరలించాలి

*గూడూరు, జనవరి 17, ప్రభాతవార్త*

గూడూరు, కొత్తగూడ, గంగారం, కోమట్లగూడెం పిహెచ్‌సిలలో పరిధిలోని గ్రామాలకు చెందిన గర్భిణీలను ప్రసవం కొరకు గూడూరు



సిహెచ్‌సికి తరలించాలని డిఎంహెచ్‌ఓ మురళీధర్ ఆయా పిహెచ్‌సిల వైద్యాధికారులు, సిబ్బందికి సూచించారు. స్థానిక సిహెచ్‌సిలో శుక్రవారం పిహెచ్‌సిల వైద్యాధికారులు, సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పలు సూచనలు చేసారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవం చేయించుకునే విధంగా గర్భిణీలను సిబ్బంది ప్రోత్సహించాలన్నారు. ఈ సమావేశంలో వైద్యాధికారులు వీరన్న, యమున, సాయినాథ్, శ్రీప్రసాద్, రాంబాబు, ప్రత్యూష, మురళి, నవత, సునీత, సిబ్బంది పాల్గొన్నారు.

## నెక్కొండ రోడ్డును బాగుచేయాలి

*గూడూరు, జనవరి 17, ప్రభాతవార్త*

గుంతల మయమై ప్రయాణీకులకు ఇబ్బందికరంగా మారిన గూడూరు-నెక్కొండ ఆర్అండ్‌బి ప్రధాన రహదారిని బాగు చేయాలని అంబేడ్కర్ యువజనసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందిక సుమన్ విజ్ఞప్తి చేసారు. ఈమేరకు శుక్రవారం స్థానిక ఆర్అండ్‌బి సబ్‌డివిజన్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసారు. ప్రతి నిత్యం ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు రోడ్డు దుస్థితి కారణంగా ఎప్పుడు ఏ ప్రమాదానికి గురవవుతారో తెలియని పరిస్థితి ఉందని వినతిపత్రంలో పేర్కొన్నారు. రోడ్డుపై పడిన గుంతలను పూడ్చడంతో పాటు రోడ్డుకు ఇరువైపులా ఉన్న దట్టమైన పొదలను తొలిగించాలని, మూలమలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయించాలని విజ్ఞప్తి చేసారు.

## రైతాంగ సాయుధపోరాట ఘనత సిపిఐదే

*కేసముద్రం, జనవరి 17, ప్రభాతవార్త*

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి పిలుపునిచ్చి ముందుకు నడిపించిన ఘనత సిపిఐ పార్టీదేనని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బి విజయసారథి అన్నారు.



కేసముద్రంలో శుక్రవారం జరిగిన సిపిఐపార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ స్వాతంత్ర సంగ్రామ సమయాన 1925లో రష్యన్ విప్లవస్ఫూర్తితో ఆవిర్భవించిన సిపిఐ పార్టీ ఆనాటినుండి ప్రజల పక్షాన నిలిచి ఎన్నో పోరాటాలు కొనసాగించిందన్నారు. నాటి హైదరాబాద్ సంస్థానంలో కొనసాగిన నిజాం రాక్షస పాలనపై సిపిఐ ఆధ్వర్యంలో జరిగిన పోరాటంలో 4వేల మంది రక్తతర్పణం చేసి అమరులయ్యారన్నారు. గల్లీ నుండి ఢిల్లీ వరకు ప్రజాక్షేత్రంలో, చట్ట సభల్లో తెలంగాణకు జైకొట్టిన సిపిఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఈనెల 25న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, సహాయ కార్యదర్శి మంద భాస్కర్, వరిపల్లి వెంకన్న, మడత నారాయణ, చొప్పరి వెంకటయ్య, చక్రు, దాసరి సాయిలు, శ్రీను పాల్గొన్నారు.

## గడ్డివామి దగ్ధం

*కేసముద్రం, జనవరి 17, ప్రభాతవార్త*

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో కత్తుల కుమారస్వామికి చెందిన గడ్డివామి శుక్రవారం జరిగిన అగ్నిప్రమాదంలో దగ్ధమైంది. కుమారస్వామి తనకున్న నాలుగు ఎకరాల భూమిలో వరి సాగు చేయగా గడ్డిని పశువులకు పశుగ్రాసం కొరకు ఇంటికి తరలించి నిల్వ చేసుకున్నాడు. కాగా శుక్రవారం ప్రమాదవశాత్తు గడ్డివామిపై నిప్పు పడి పూర్తిగా దగ్ధమైందని గ్రామస్తులు తెలిపారు. అదేవిధంగా ఆయన గడ్డివామి పక్కనే ఉన్న బండి మంజులకు చెందిన ఎకరం గడ్డివామి కూడా ఈ ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైందని తెలిపారు. అగ్నిమాపకదళ సిబ్బంది చేరుకొని మంటలను ఆర్పివేసారని, దగ్ధమైన గడ్డి విలువ రూ.40వేల వరకు ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. ఇదిలా ఉండగా కావాలనే ఎవరో తన గడ్డివామికి నిప్పంటించారని రైతు కుమారస్వామి ఆరోపించాడు.






## కోమాట్లాగూడెం పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

*గంగారం జనవరి 17ప్రభాతవార్త*

మండల కేంద్రంలో ని కోమాట్లాగూడెం జడ్ పి ఎస్ ఎస్ పాఠశాల 20082009 విద్యాసంవత్సరం కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం కు 16 సంవత్సరాల తరువాత కోమాట్లాగూడెం జడ్ పి ఎస్ ఎస్ లో




ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మొదటగా పాఠశాల హెచ్ ఎమ్,మదుకర్ రెడ్డి,ఉపాధ్యాయులు విద్యార్థులతో కలసి జ్యోతి ప్రజ్వలన చేశారు అనంతరం పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు ఒక్కొక్కరుగా తన బాల్య విద్యాబ్యాసం ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగం తమ తమ వ్యక్తిగత బాల్య దశలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా సభవేదిక పై తమ తమ మనోభావాలను బాల్యంలో చదువుకున్న పాఠశాల తీపి గుర్తులనునెమరు వేసుకుంటూ సంతోషంగా గడిపారు అనంతరం తమకు విద్యాబోధన లు నేర్పిన గురువులకు జ్ఞాపికంగా మెమోంటో సాలువలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, దేవేందర్,నర్సయ్య, ప్రభాకర్, సురేష్,మోహనరావు, జ్యోతి, అశోక్,రవి, విద్యార్థులు, శిరీష్, ప్రవీణ్, రాకేష్,సతీష్,కల్యాణి,లావణ్య,శోభ,ఎలేంద్ర,సంధ్య,కృష్ణవేణి,అశ్విని,తదితర ులు పాల్గొన్నారు

## శబరిమలకు బయలుదేరిన అయ్యప్పస్వాములు

*జనగామ కల్చరల్, జనవరి 17 ప్రభాతవార్త :*

మండలరోజులపాటు హరిహర సుతుడైన అయ్యప్పస్వామి మాలధరించి, కటిన దీక్ష చేసి దేవాలయ అర్చకులు కాసోజు రాజేశ్వరాచార్యుల ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకొని శబరిమలకు బయలు దేరారు. జనగామ జిల్లా కేంద్రంలోని బాణాపురం శ్రీ అయ్యప్పస్వామి దేవాలయం నుండి సుమారు ముప్పై మంది అయ్యప్ప మాలాధారులు శుక్రవారం శబరియాత్రకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పదేవాలయ చైర్మన్ రామిని శ్రీనివాస్, గురు స్వాములు ఓరుగంటి సంతోష్ కుమార్, కొల్లూరి ఆనందం, గట్టు దామోదర్, చెంచారపు వరదారెడ్డి, రాజేంద్ర ప్రసాద్, హరిచందర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాల అమలుకు పకడ్బందీగా సర్వే నిర్వహించాలి..



**కాటారం, జనవరి 17, ప్రభాతవార్త**

ప్రభుత్వ పథకాల అమలుకు పకడ్బందీగా సర్వే నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో అధికారులు సర్వే సరళిని పరిశీలించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం ఆయన కాటారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో సర్వే ప్రక్రియను కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లా వ్యాప్తంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రతా కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారుల ఎంపి కనాలుగు ప్రతిష్ఠాత్మక పథకాల అమలుకు సర్వే జరుగుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు పథకాల అమలుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సర్వే ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ఈ సర్వేలో భాగంగా పర్యవేక్షణకు అన్ని మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించగా, విచారణా బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వివరాలను సేకరిస్తున్నాయని ఆయన వివరించారు. సర్వే నిర్వహణ ద్వారా పథకాల అమలకు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. సర్వే నిర్వహణకు ప్రజల సహకారం అందించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాల లబ్ధి ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన స్పష్టం చేశారు. రైతు భరోసాకు సాగులో ఉన్న భూముల వివరాలు నమోదుకు వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వేలో పాల్గొంటున్నారని తెలిపారు. వ్యవసాయానికి అనువుగా లేని భూములు అనగా నాలాలు, కన్వర్షన్ అయిన భూములు, రియల్ ఎస్టేట్ భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, ప్రభుత్వం ప్రాజెక్టులు కొసం తీసుకున్న భూములు తదితర వివరాలను ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పకడ్బందీగా నమోదులు చేస్తున్నట్లు తెలిపారు. సర్వేలో ఏమైనా సమస్య వస్తుందా, వస్తే కారణాలను వ్రాయాలని సూచించారు. 20 వ తేదీ వరకు సర్వే జరుగుతుందని, 21 నుండి 24వ తేది వరకు గ్రామసభలు నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సర్వే, గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అడ్డూరి బాబు, నాయబ్ తహసీల్దార్ ఎం. రామ్మోహన్ గౌడ్, మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి, వ్యవసాయ విస్తరణ అధికారి దివ్యజ్యోతి , పంచాయతీ కార్యదర్శి జ్యోష్న , గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో అధికారులు సర్వే సరళిని పరిశీలించాలి..

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### కొత్తపల్లిలో సర్వే ప్రక్రియను పరిశీలన చేసిన కలెక్టర్

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### సింగరేణి జియం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి

**గణపురం జనవరి 17 ప్రభాతవార్త**



సింగరేణి ఆధ్వర్యంలో ఈ నెల 19 న నగరంపల్లిలో నిర్వహించనున్న ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. భూపాలపల్లి ఏరియాలోని ఓసీ 3 ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామ ప్రజలకు రేమెడియేషన్ మేజర్స్ లో భాగంగా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ నెల 19 ఆదివారం ఉదయం 8 గంటలకు నగరంపల్లి ప్రాథమిక పాఠశాలలో సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని జిఎం తెలిపారు ఈ వైద్య శిబిరంలో నిపుణులైన సింగరేణి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు 2డీఎకో పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేస్తారని డీజీఎం పర్సనల్, అధికార ప్రతినిధి కె. మారుతి తెలిపారు. నగరంపల్లి కొండంపల్లి, ధర్మారావుపేట పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై సింగరేణి సంస్థ అందిస్తున్న ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు మహాజనసభ

**హన్మకొండ బ్యూరో జనవరి 17. ప్రభాత వార్త:**

వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మహా సభ 20012025 సోమవారం ఉదయం 11:00 గంటలకు టీజీ క్యాబ్ చైర్మన్ వరంగల్ డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు గారి అధ్యక్షతన మరియు పాలకవర్గ సమక్షంలో నక్కలగుట్ట యందు డీసీసీ బ్యాంకు ప్రధాన కార్యాలయం మూడవ అంతస్థులో గల ఆడిటోరియం లో సమావేశం నిర్వహించబోతున్న ఇట్టి సమావేశానికి మహా జన సభ సభ్యులు దీనిని నోటీసుగా భావించి తప్పక హాజరు కావాల్సిందిగా మరియు 2024 25 సంవత్సరంలో ఇప్పటి వరకు బ్యాంకు సాధించిన పురోగతిపై, సాదించాల్సిన అబివృద్ధికి సంబంధించిన చర్చలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని డిసిసిబి బ్యాంక్ సీఈఓ లీదీ.వజీర్ సుల్తాన్ తెలియజేశారు.

## పోలీస్ క్రీడారుల

# క్రీడా ప్రదర్శన స్ఫూర్తిగా నిలవాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

### జె ఎన్ ఎస్ స్టేడియంలో పోలీస్ కమిషనరేట్ 3వ స్పోర్ట్స్ మీట్ ప్రారంభం

**వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త**

విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్ళు వున్న క్రీడల్లో రాణిస్తున్న పోలీసులు ఇతర క్రీడాకారులకు పోలీస్ క్రీడాకారులు క్రీడా ప్రదర్శన స్పూర్తిగా నిలవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ మూడవ స్పోర్ట్ అండ్ గేమ్స్ మీట్ 2025ను వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం ప్రారంభించారు. శుక్రవారం నుండి మూడు రోజుల పాటు హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరుగుతున్న ఈ పోలీస్ క్రీడల్లో తోలి రోజు ప్రారంభోత్సవ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరయి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ క్రీడాకారులు నిర్వహించిన మార్చ్ఫాస్ట్ను నిర్వహించగా, క్రీడలు నిర్వహిస్తున్న మైదానంలో పోలీస్ కమిషనర్ క్రీడా జెండాను ఎగురవేయడంతో పాటు, అకాశంలోకి పావురాలను, బెలూన్లను ఎగురవేయడగా పోలీస్ క్రీడాకారులు తీసుకవచ్చిన క్రీడా జ్యోతిని పోలీస్ కమిషనర్కు అందజేసారు. ఈ క్రీడల ప్రారంభోత్సవం సందర్భంగా పురుషుల, మహిళలకు ఎర్పాటు చేసిన ఎనిమిది వందల మీటర్ల పరుగు పోటీలతో , వాలీబాల్ క్రీడలను వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రారంభించారు.




అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ముందుగా ఈ క్రీడల్లో ఉత్సహంగా పాల్గోన్న క్రీడాకారులతో పాటు, క్రీడల నిర్వహణాధికారులను పోలీస్ కమిషనర్ అభినందనలు తెలుపుతూ మూడు రోజుల పాటు నిర్వహించే ఈ క్రీడల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్కు సంబంధించిన మూడు జోన్లతో పాటు మొత్తం ఆరు జట్లు 12 క్రీడాంశాల్లో పోలీస్ క్రీడాకారులు పోటీ పడుతారని. ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు త్వరలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గోనాల్సి వుంటుందని. క్రీడల్లో గెలుపు ఓటములు ముఖ్యం కాదని, మీరు క్రీడల్లో ప్రతిభ కనబరిచారో ముఖ్యమని అన్నారు. ఈ క్రీడల ద్వారా మీ శారీరక దారుఢ్యం పెరగడంతో పాటు, పనిఒత్తిళ్ళను అధిగమించి ఆరోగ్యంగా వుంటారని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో డిసిపిలు రవీందర్, రాజమహేంద్రనాయక్, అదనపు డిసిపిలు రవి, సురేష్కుమార్, జనగామ ఏఎస్పి పండరీ చేతన్ నితిన్తో పాటు ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐలు, ఎస్.ఐలతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది ఈ క్రీడల్లో ఉత్సహంగా పాల్గోన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్కరికీ అందేలా కృషిచేయాలి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

**జనగామ టౌన్, జనవరి 17 ప్రభాతవార్త :**

అర్హులైన ప్రతీఒక్కరికీ సంక్షేమపథకాలు అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జనగామ మున్సిపాలిటీ పరిధిలోని కుర్మవాడ, బాలాజీనగర్ లలో, ఘనపూర్ నియోజకవర్గ పరిధిలో చిల్పూర్ మండలంలో జరుగుతోన్న సర్వేతీరును, వ్యవసాయ యోగ్యంకాని భూములను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సిబ్బంది నిర్వహిస్తోన్న సర్వేసరళిని పరిశీలిస్తూ, సంబంధిత వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇంటి సభ్యులతో మాట్లాడారు. ఇంట్లో ఎంత మంది ఉంటారు? ఏం వృత్తి చేస్తారు? ఇల్లు ఎవరి పేరుమీద ఉంది? ఏమైనా పొలాలు ఉన్నాయా? అని వివరాలను సేకరించారు. అర్హులైనవారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తోన్న ఈ సర్వే ప్రక్రియలో ఎలాంటి తప్పులు దొర్లకుండా నిర్లక్ష్యానికి తావివ్వకుండా కుటుంబాల సమగ్ర వివరాలను సేకరించి, ఫార్మ్‌లో క్రమ పద్ధతిలో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. పంటపెట్టుబడి సాయం కింద అందించే రైతు భరోసాకు సంబంధించి సాగుకు యోగ్యమైన భూములను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని, నాలా కన్వర్షన్, గుట్టలు, రాళ్ళు, రప్పలతో సేద్యానికి అనుకూలంగాలేని భూములను నిశితంగా గుర్తించాలని, ఎక్కడా కూడా అవకతవకలకు పాల్పడొద్దని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యవేక్షణలో కలెక్టర్ వెంట ఆర్డీఓ వెంకన్న, ఆయా మండలాల ప్రత్యేక అధికారులు స్వరూప, మాధవీ లత, ఎంపిడిఓలు విజయశ్రీ, శంకర్ నాయక్, తహసీల్దార్‌లు వెంకటేశ్వర్లు, సరస్వతి, ఆర్ఐలు, ఏఈఓలు, ఎంపీఓలు, ఎంఏఓలు, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

### ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారి వినయ్‌కృష్ణారెడ్డి

**పాలకుర్తి, జనవరి 17 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పథకాలను అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు క్షేత్ర స్థాయిలో నిర్వహించబడుతున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం పాలకుర్తి మండలంలోని పాలకుర్తి గ్రామపంచాయతీ కార్యాలయంతో పాటు పాలకుర్తి మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని, కొడకండ్ల మండలంలోని లక్ష్మక్కపేట గ్రామాన్ని సందర్శించి సర్వేబృందాల పనితీరును తనిఖీ చేశారు. సర్వే కోసం నియమించిన బృందంలోని సిబ్బంది అందరు వచ్చారా లేదా అని ఆరా తీశారు. సర్వే కోసం నియమించిన బృంద అధికారులతో మాట్లాడుతూ.. సర్వేలో తప్పులు లేకుండా భాద్యతతో పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి లబ్ధిదారుని వివరాలను జాగ్రత్తగా పరిశీలించి, అవసరమైన డేటాను సక్రమంగా నమోదు చేయాలని, ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియలో సరైన డేటాను సేకరించాలన్నారు. ఎటువంటి తప్పిదాలు జరగకుండా ఖచ్చితత్వంతో ఈ ప్రక్రియను నిర్వహించాలని స్పష్టం చేశారు. కుటుంబం సభ్యుల వివరాలు, పథకాలకు అర్హత వంటి అంశాలను సర్వేబృందాలతో కలిసి పరిశీలించారు. రైతుభరోసా పథకం ద్వారా పేద రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం కృషి



చేస్తోందన్నారు. ఈ పథకం ద్వారా లక్షలాది మంది రైతులకు లబ్ధిచేకూర్చే ప్రయత్నంలో భాగంగా, అర్హులైన రైతులను గుర్తించేందుకు సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపట్టాయన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో నిరుపేదలకు ఇల్లు అందజేసే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాపథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు సంక్షేమాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. సర్వేపూర్తిగా పారదర్శకంగా ఉండాలన్నారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వసంత, జిల్లా పౌరసరఫరాల అధికారి సరస్వతి, తహసీల్దార్ శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

## లక్ష డప్పులు దండోరను విజయవంతం చేయాలి.

### శాయంపేట మండల స్టీరింగ్ కమిటీ చైర్మన్ ముక్కెర ముఖేష్ మాదిగ.

**శాయంపేట,జనవరి 17,ప్రభాత వార్త:** శాయంపేట మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు మంద రాజు మాదిగ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల స్టీరింగ్ కమిటీ చైర్మన్ ముక్కెర ముఖేష్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7 జరగబోయే వేల గొంతులు లక్ష డప్పులు



దండోరా సాంస్కృతిక మహా ప్రదర్శన విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల స్టీరింగ్ కమిటీ చైర్మన్ ముక్కెర ముఖేష్ ఒక ప్రకటన లో పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే అమలు చేయాలని, లేకుంటే సర్కారుకు చావు డప్పు వాయించడం ఖాయమని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్రాన్ని రెండుసార్లు సాధిస్తే వర్గీకరణ ఉద్యమంతో వర్గీకరణను మూడుసార్లు సాధించామని అయిన ఇప్పటికీ స్వార్థపరులు కొంతమంది మాలలు అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్గీకరణకు అడ్డుపడుతూ కొంతమంది చర్యల వల్ల సమాజంలో మాలలు చీదరించబడుతున్నారని, వర్గీకరణ ఉద్యమానికి సమాజంలోని అన్ని వర్గాల మద్దతు ఉంటే వర్గీకరణ వ్యతిరేకులు మాత్రం ఒంటరి వాళ్ళు అని అన్నారు.డప్పుతోనే ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకులను ఓడిద్దామని వేల గొంతులు, లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఇంటి నుంచి ప్రతి ఒక్కరూ సంకకు డప్పులు సంకనేసుకొని దండోరా మోగిస్తూ ట్యాంక్ బండ్ కు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పరమేష్ మాదిగ,దైనంపెల్లి సుధాకర్ మాదిగ, మొగిలి మాదిగ,యువసేన మండల నాయకులు సుదర్శన్ మాదిగ, సాంబయ్యలు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షలు ప్రిపేరయ్యే మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్ష!

**ప్రభాతవార్త హనుమకొండ (విద్యా విభాగం) జనవరి17 :** పోటీ పరీక్షల కోసం ప్రిపేరయ్యే మైనారిటీ అభ్యర్థులకు బేసిక్ ఫౌండేషన్ ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు వరంగల్ జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి రమేష్ తెలిపారు. రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో 4 నెలల పాటు హైదరాబాద్ లో ఈ శిక్షణ ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల వారు సరైన ధ్రువపత్రాలతో వచ్చే నెల, ఫిబ్రవరి 15 వరకు రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

## రాయపర్తి మండలం బాధిత కుటుంబాలను పరామర్శించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**రాయపర్తి ప్రభాతవార్త జనవరి 17** రాయపర్తి మండల బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయులు చేసిన ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు.పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాల్లో బాధిత మృతుల కుటుంబాలను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం అందిస్తూ, వారికి చేయూతగా ఉంటామని హామీ ఇచ్చారు..ఈ సందర్భంగా వారితో పాటు మండల ప్రముఖులు, పార్టీ సీనియర్ నాయకులు, యువత నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు. ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు మరియు మద్దతు అందించేందుకు వారు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.



## వేల గొంతులు లక్ష డప్పులు దండోరాను విజయవంతం చేయాలి

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్

**పరకాల జనవరి 17 (ప్రభాత వార్త )** ఫిబ్రవరి 7న ఎంఆర్ పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరగబోయే వేల గొంతులు లక్ష డప్పులు దండోరా సాంస్కృతిక మహా ప్రదర్శన విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ ఒక ప్రకటన లో పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణ



రాష్ట్రంలో తక్షణమే అమలు చేయాలని, లేకుంటే సర్కారుకు చావు డప్పే అని, దండోరా దండయాత్ర చూపిస్తామన్నారు. తెలంగాణ ఉద్యమ సమ యంలో తెలంగాణ రాష్ట్రాన్ని రెండుసార్లు సాధిస్తే వర్గీకరణ ఉద్యమంతో వర్గీకరణను మూడుసార్లు సాధించామని అయిన ఇప్పటికీ స్వార్థపరులు కొంతమంది మాలలు అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్గీకరణకు అడ్డుపడుతూ కొంతమంది చర్యల వల్ల సమాజంలో మాలలు చీదరించబడుతున్నారని, వర్గీకరణ ఉద్యమానికి సమాజంలోని అన్ని వర్గాల మద్దతు ఉంటే వర్గీకరణ వ్యతిరేకులు మాత్రం ఒంటరి వాళ్ళు అని అన్నారు. డప్పుతోనే ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకులను ఓడిద్దామని వేల గొంతులు, లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఇంటి నుంచి ప్రతి ఒక్కరూ సంకకు డప్పులు వేసుకొని దండోరా మోగిస్తూ ట్యాంక్ బండ్ కు తరలిరావాలని కోరారు. వర్గీకరణ వ్యతిరేకుల గుండెల్లో దండోరా మోగించి వర్గీకరణ సాధించుకోవాలని అన్నారు.

## ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ ని కలిసిన స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకత్వం

**జనవరి 17, ప్రభాతవార్త బాలసముద్రం :** శుక్రవారం మధ్యాహ్నం స్టాఫ్ అండ్ వర్కర్ ఫెడరేషన్ వరంగల్ రీజినల్ కమిటీ ఆధ్వర్యంలో రీజనల్ మేనేజర్ గారికి ఫెడరేషన్ న్యూ ఇయర్ డైరీ



ఇచ్చి మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ఎస్ రావు, ఆర్టీసీ వరంగల్ రీజియన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్, హనుమకొండ డిపో మేనేజర్ ధరమ్ సింగ్, రీజియన్ అధ్యక్షులు సిహెచ్ రామ్ చందర్, 9 డిపోల అధ్యక్ష కార్యదర్శులు, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ డి విజయ భాను స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కార్మిక సంఘానికి కార్మికులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఆర్టీసీ అభివృద్ధికి రీజియన్ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కార్మికులను కోరారు.

## బహుజన స్టూడెంట్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరించిన

**శాయంపేట, జనవరి 17, ప్రభాతవార్త:** బహుజన స్టూడెంట్ యూనియన్ నూతన సంవత్సర క్యాలెండర్ను స్థానిక ఎస్సై పరమేశ్ శుక్రవారం ఠాణాలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలు పరిష్కరించడం లో విద్యార్థి సంఘాలు పాత్ర అవసరమని అన్నారు. విద్యార్థులను చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి మార్గంలో తీసుకెళ్లేందుకు విద్యార్థి సంఘాలు కృషి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ నాగుల పవన్ కళ్యాణ్, బి ఎస్ యు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మంద సురేష్, మండల అధ్యక్షులు పెంబర్తి భరత్, పరకాల మండల ఉపాధ్యక్షులు రాజకుమార్ పాల్గొన్నారు.



## గర్జిస్తున్న గ్రామ సింహాలు

### భయాందోళనలో పట్టణ ప్రజలు

### పట్టించుకోని అధికారులు, పాలకులు

**(పరకాల ప్రభాతవార్త )** పరకాల పట్టణంలో వీధి కుక్కలు విపరీతంగా పెరిగిపోతుండడంతో ప్రజలు బయటకు వెళ్లాలంటే భయాందోళన చెందుతున్నారు. అదమరిచి వాహనాలపై వెళ్తే వారిని కుక్కలు వెంబడిస్తున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కుక్కలు కరవడం వలన రేబిస్ వ్యాధి సోకుతుందని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. వీధి కుక్కలు రోడ్లపై, కాలనీల్లో స్వైర విహారం చేస్తున్నాయి. ఎక్కడ చూసిన గుంపులుగా



తిరుగుతున్నాయి. నడుచుకుంటూ వెళ్తున్న వారిపై విరుచుకుపడుతున్నాయి. ఇలా రోజుకో కాలనీ లో కుక్క కాటుతో బాధితులు ఇబ్బందులు పడుతున్నారు.మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో విద్యుత్ పోయిన సమయంలో భయంతో రోడ్లపై నడిచేందుకు ప్రజలు భయభ్రాంతులకు గురౌతున్నారు. కనీసం అధికారులు స్పందించి వీధి కుక్కల బారి నుండి రక్షించాలని స్థానికులు కోరుతున్నారు. ఇంత జరుగుతున్నా మున్సిపాలిటీ అధికారులు,ప్రజాప్రతినిధులు మాత్రం





చర్యలు తీసుకోకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పిచ్చి కుక్కల స్వైర విహారం పరకాల పురపాలక సంఘం పరిధిలో పిచ్చికుక్కలు తిరుగుతూ పలువురిని కరుస్తున్నట్లు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గురువారం బస్టాండ్ సమీపంలో పిచ్చికుక్క దాడి చేసి 10 మందిని తీవ్రంగా గాయపర్చింది.తీవ్రంగా గాయపడ్డ వారిని వైద్యం కోసం పరకాల సివిల్ హాస్పిటల్ తరలించారు. పట్టణంలో గత కొన్ని రోజులుగా కుక్కల బెడద ఎక్కువైందని, కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని అధికారులకు విన్నవిస్తున్న పట్టించుకోవడంలేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కుక్కల బెడద నుండి కాపాడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.వీధి కుక్కలను నియంత్రించాలి...బీజేపీ మాజీ పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి వీధి కుక్కల బారి నుంచి పరకాల పట్టణ ప్రజలను కాపాడాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి డిమాండ్ చేశారు. ప్రస్తుతం పట్టణంలో వీధి కుక్కల బెడద ఎక్కువైందన్నారు.రాత్రి వేళల్లో వీధి కుక్కలు అరుస్తుండడంతో నిద్ర పట్టని పరిస్థితులు నెలకొంటున్నాయి.రోడ్లపై తిరుగుతున్న వాహనాలపై వెళ్లేవారిని వెంబడిస్తూ వారిని గాయాలపాలు చేస్తున్నాయి. మున్సిపాలిటీలో అనేక చోట్ల వీధి కుక్కలు కరవడంతో పరకాల ప్రభుత్వ ఆసుపత్రిలో బాధితులు చికిత్స పొందుతున్నారని చెప్పారు. తక్షణమే మున్సిపల్ అధికారులు వీధి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## కరెంట్ షాక్ తో కాడెద్దు మృతి

**తరిగొప్పుల, జనవరి 17 ప్రభాతవార్త :** తరిగొప్పుల మండలకేంద్రంలోని పెద్దచెరువు సమీపంలో వ్యవసాయ రైతు పోచమ్మల బుచ్చయ్య, వేరొక రైతుకు వరి నాటు వేసేందుకు గాను పొలంకు గొర్రు వేస్తుండగా వరం గట్టుపైన ఉన్న మోటర్ విద్యుత్ తీగలను గమనించక పోవడంతో ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో కాడెద్దు ఒకటి మృతి చెందింది. బుచ్చయ్య రైతుకు అదృష్టవశాత్తూ స్వల్ప గాయాలతో బయట పడ్డాడు. గాయాలైన బుచ్చయ్యను సమీప రైతులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కాగా, మృతిచెందిన ఎద్దు విలువ దాదాపు యాభై వేలు ఉంటుందని బాధితుని కుటుంబీకులు తెలిపారు. ప్రభుత్వం సాయం అందించాలని రైతులు కోరారు.

## గ్రామాభివృద్ధిపై కమిటీ కసరత్తు

**బచ్చన్నపేట, జనవరి 17 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండల కేంద్రంలో గ్రామాభివృద్ధి కమిటీపై అఖిలపాక్ష నాయకులు కులసంఘాల నాయకులు కసరత్తు నిర్వహించారు. ఈ



సందర్భంగా పలుపార్టీల నాయకులు మాట్లాడుతూ బచ్చన్నపేటలో కోతుల బెడద తీవ్రంగా ఉన్నందున నివారణ చర్యలు చేపట్టేందుకుగాను గ్రామాభివృద్ధి కమిటీ ఏర్పాటుచేసి తద్వారా కోతుల నివారణ చర్యలు చేపట్టుటకు సిద్ధమయ్యారు. గ్రామంలో కోతులను పట్టుటకుగాను ప్రత్యేక బోనులను ఏర్పాటు చేసి బోనులో చిక్కిన వాటిని అటవీ ప్రాంతంలో వదిలిపెట్టుటకు కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కమిటీ గ్రామాభివృద్ధి కమిటీగా నియామకం చేసి తద్వారా పలు సమస్యలకు చెక్‌పెట్టేలా ఉపయోగపడటం, గ్రామాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలుపార్టీల నాయకులు, కులసంఘాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెట్రోల్‌పంపులలో వినియోగదారులకు అందని సౌకర్యాలు

**తరిగొప్పుల, జనవరి 17 ప్రభాతవార్త :**

పెట్రోల్ బంక్‌లు వాహనదారులతో ఎప్పుడు బిజిగా ఉంటాయి. పెట్రోల్, డీజిల్ ఇంధనంకోసం వాహనదారులు బారులు తీరుతారు. నిత్యం రద్దీగా ఉండే దాంట్లో బంక్‌లు ఒకటి. అయితే పెట్రోల్ బంక్‌లలో పెట్రోల్, డీజిల్ దొరకడమే కాదు ప్రజల కోసం ఉచిత సర్వీసులైన త్రాగునీరు, మూత్ర శాలలు, మరుగుదొడ్లు, ఇంధన నాణ్యత ప్రమాణాలు పాటించక పోవడం, రెండు, మూడు, నాలుగు తదితర చక్రాల వాహనాలకు ఉచితంగా గాలినింపడం, వినియోగదారులకు ప్రథమ చికిత్స, అత్యవసరానికి చరవాణి సదుపాయాలు తప్పకుండా వినియోగదారులకు అందుబాటులో ఉండాల్సిందే. కానీ మండలంలోని పెట్రోల్‌బంక్‌లలో ఉచిత సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండక, ముఖ్యంగా వాహనాలకు గాలినింపే సదుపాయం అందుబాటులో లేక వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వినియోగదారులు దీనిపై అమ్మకందారులను ప్రశ్నించగా వారు దురుసుగా ప్రవర్తించడం గమనార్హం. అన్ని సేవలు అందుబాటులో ఉంచుతామని ప్రభుత్వం దగ్గర బంక్ అనుమతులు తీసుకున్న యాజమాన్యం ఈ సేవలపై వైఫల్యం చెందడం ఏమిటని ప్రజలు మండిపడుతున్నారు. దీనిపై సంబంధిత అధికారులు చొరవతీసుకొని సమస్యను పరిష్కరించాలని అటు వినియోగదారులు, ఇటు ప్రజలు మొరపెట్టుకుంటున్నారు.

## నిరుపేద కుటుంబానికి గ్రామ వాట్సప్‌గ్రూప్‌సభ్యుల ఆర్థికసాయం

**రఘునాథపల్లి, జనవరి 17 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి మండలం మేకలగట్టు గ్రామానికి చెందిన పగిడిపల్లి చంద్రశేఖర్ శుక్రవారం అనారోగ్యంతో మృతిచేందాడు. నిరుపేద కుటుంబానికి మేకలగట్టు గ్రామస్తులు అందరు కలిసి రూ.37వేలు ఆర్థికసహాయం అందజేసి అండగా నిలిచారు. గ్రామ వాట్సాప్‌గ్రూప్ సభ్యులు దాతల సహకారంతో అందించిన రూ.37వేలు తక్షణసాయంగా అంత్యక్రియల కోసం మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. నిరుపేద కుటుంబానికి భరోసా కల్పించిన గ్రామస్తులు, శ్రేయోభిలాషులకు గ్రామ మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, వివిధ పార్టీల నాయకులు, యువకులు పేరుపేరునా ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు.



## సీపీఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

**పాలకుర్తి, జనవరి 17 ప్రభాతవార్త :**

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం భారతరాజ్యాంగాన్ని రద్దుచేసి మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలన్న లక్ష్యంతో పరిపాలన చేయాలని చూస్తుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు ఎండి.అబ్బాస్ వాపోయారు. తెలంగాణలో ఈనెల 25 నుండి 28వరకు సంగారెడ్డి పట్టణంలో నిర్వహించే సిపిఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ సభ కరపత్రాలు, గోడ పత్రికలను ఆయన నాయకులతో కలిసి ఆవిష్కరించారు. శుక్రవారం పాలకుర్తి లోని రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ స్మారక భవనంలో జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇర్రి అహల్య అధ్యక్షత నిర్వహించారు. అనంతరం అబ్బాస్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ సర్కార్ నూతన ఆర్థిక విధానాలతో పాటు నయా ఉదార వాద విధానాలను చాలా వేగవంతంగా అమలు చేస్తుందన్నారు. కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతూ అంబానీ, ఆదానిలకు మోడీ సర్కార్ వరంల మారిందన్నారు. ప్రజలపై భారాలు మోపుతూ పెట్రోల్, డీజిల్ ,గ్యాస్ రోజువారిగా వాడుకునే సరుకుల ధరలు విపరీతంగా పెంచిందన్నారు. ప్రజలు బతకలేని దుర్భర స్థితిలో ఉన్నారన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తుందని, అన్ని వర్గాల ప్రజల్లో అసంతృప్తి పెరుగుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్లో ఒకటి, రెండు అమలు చేసి మిగితా సమస్యల గురించి మీనమేషాలు లెక్కిస్తూ రైతులు కార్మికులు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో తాత్సారం చేస్తుందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, సింగారపు రమేష్, రాపర్తి సోమయ్య, సాంబరాజు యాదగిరి, బోట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, జోగు ప్రకాష్, మునిగేల రమేష్, బీ. చందు నాయక్, చిట్యాల సోమన్న, సుంచు విజేందర్, బోడ నరేందర్, ఉపేందర్, బెల్లంకొండ వెంకటేష్, కొడపాక యాకయ్య, ఎండి. షబానా, బిట్ల గణేష్, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల నాయకులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదర్ తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజాప్రభుత్వం

**బచ్చన్నపేట, జనవరి 17 ప్రభాతవార్త :**

కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వమని, తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక జనగామ ఎమ్మెల్యే ప్రజల బాగోగులు చూడకుండా తనసొంత యూనివర్సిటీని కాపాడుకోవడానికి పాకులాడుతున్నారని మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు కొమ్మురి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలంలోని బండనాగారం గ్రామంలో పలుఅభివృద్ధి కార్యక్రమాలకు డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి భూమిపూజ చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసింది తమ ప్రభుత్వం అని తెలిపారు. అభివృద్ధి పేరుతో లక్షలకోట్లు అప్పుగా తెచ్చి కల్వకుంట్ల కుటుంబం లాభపడిందని, తెలంగాణ ప్రజలకు ఎలాంటి ఉపయోగం జరగలేదని పేర్కొన్నారు. జనగామ, చేర్యాలప్రాంత రైతులకోసం తపాస్‌పల్లి కి దేవాదుల నీళ్లు తీసుకువస్తే గత ప్రభుత్వంలో తన అధికార బలంతో పక్క నియోజకవర్గానికి నీళ్లు మళ్లించిన వ్యక్తి హరీష్‌రావు అని, ఇక్కడ ఉన్న స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి కబ్జాలతో ఈ ప్రాంత రైతు నోట్లోమట్టి కొట్టారని పేర్కొన్నారు. జనగామ ప్రాంత అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. నియోజవర్గంలోని ప్రతీకార్యకర్తకు అండగా ఉంటానని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వమని, తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక, జనగామ ఎమ్మెల్యే ప్రజల బాగోగులు చూడకుండా తన సొంత యూనివర్సిటీని కాపాడుకోవడానికి పాకులాడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నూకలబాల్ రెడ్డి, కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ విప్లవ్ రెడ్డి, పూజారి ఆంజనేయులు, జిల్లా సీనియర్ నాయకులు ఇజ్జగిరి రాములు, చల్లా సురేందర్ రెడ్డి, ఇజ్జగిరి శేఖర్, పరుశరాములు, గండిసురేష్, మసూద్, ఆరేళ్ల భాస్కర్, జంగిలిస్వామి, కనకయ్య, ఆల్వాలఎల్లయ్య, నిమ్మ కరుణాకర్‌రెడ్డి, బందారపు క్రాంతి, గంగం బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.



## షోరూంల డీలర్లు, యజమానులు రోడ్డుభద్రతపై అవగాహన కల్పించాలి

**జనగామ టౌన్, జనవరి 17 ప్రభాతవార్త :**

జాతీయరోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం జనగామ జిల్లాలో గల ట్రాక్టర్ షోరూమ్స్, కార్ల షోరూంలు, టువీలర్ షోరూం



డీలర్లు, యజమానులతో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జనగామ జిల్లా రవాణా అధికారాఇ జివీ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వాహనాలు కొనుగోలు చేసే వినియోగదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించడం జరిగిందని, అలాగే రోడ్డుభద్రతపట్ల అవగాహనకు సంబంధించిన పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా రవాణాధికారి జీవి శ్రీనివాస్ గౌడ్‌రతోపాటు కానిస్టేబుల్ వెంకటేష్, సమద్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు

## దివ్యాంగులకు ఉపకరణాల ఎంపిక శిభిరాలు

**మహబూబాబాద్,జనవరి17,ప్రభాతవార్త:**

దివ్యాంగులు, వయోవృద్దులకు ఉపకరణాలు అందజేయడానికై అలెంకో వారి సహకారంతో ఈ నెల 20న గిరిజన భవన్ మహబూబాబాద్, 21న ఇండోర్ స్టేడియం మరిపెడ, 22న రత్నం ఇంజనీర్ హౌస్ ప్రక్కన హాల్ డోర్నకల్, 23న రైతు వేధిక తొర్రూరు, 24న రైతువేధిక కొత్తగూడలో శిభిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి ధనమ్మ శుక్రవారం ఒక ప్రకనటలో పెర్కొన్నారు. ఈ శిభిరాల్లో బ్యాటరీ సైకిల్స్, వీల్‌చైర్స్, ట్రైసైకిల్స్, వినికిడి యంత్రాలు, చేతికర్రలు, వాకింగ్ స్టిక్స్ తదితర ఉపకరణాల ఎంపిక శిభిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. శిభిరానికి హాజరయ్యే వారు యుడిఐడి కార్డు, సదరం సర్టిఫికెట్, ఆధార్, రేషన్/ఆదాయం, 2ఫొటోలు వెంట తీసుకరావాలని సూచించారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 9133415312, 9177260816 నెంబర్లను సంప్ర దించాలన్నారు.

## పకడ్బందీగా అర్హులను గుర్తించాలి

**మరిపెడ,జనవరి17,ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలను మున్సిపాలిటి సిబ్బంది ప్రభుత్వ నియమనిబంధనలకు అనుగుణంగా అర్హులను గుర్తించాలని మరిపెడ మున్సిపాలిటి కమిషనర్ కంచర్ల నరేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి కేంద్రంలో నిర్వహిస్తున్న రైతుభరోసా, కొత్త రేషన్‌కార్డుల జారి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఈ నెల 26న నాలుగు గ్యారెంటిలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తున్నారన్నారు. అందులో భాగంగా ప్రజాపాలనలో ధరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరి ఇండ్లకు వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకే అందేవిధంగా చూడడమే తమ బాధ్యత అన్నారు. ప్రజలు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని, దశల వారిగా అర్హులందరికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు హమ్మద్, హన్సర్, సిబ్బంది పాల్గొన్నారు.